ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

FRIDAY 12TH DECMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 252 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 12 డిసెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 252 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అనుమానాస్పద 3.02 కోట్ల ఐఆర్‌సీటీసీ ఖాతాల తొలగింపు

**రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి**

న్యూఢిల్లీ,డిసెంబర్11 తత్కాల్ టికెట్ల జారీ విషయంలో ఇటీవల అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఐఆర్‌సీటీసీ ఖాతాల ఏరివేతనూ అదే స్థాయిలో చేపట్టింది. ఇందులో భాగంగా ఈ ఏడాదిలో జనవరి నుంచి ఇప్పటి వరకు 3.02 కోట్ల అనుమానాస్పద యూజర్ ఐడీలను డీయాక్టివేట్ చేసినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఒఐంఓంఎ వంటి యాంటీ బాట్ టెక్నాలజీని వినియోగించి నకిలీ, ఆటోమేటెడ్ ప్రయత్నాలను అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు లోక్‌సభలో ఆయన ఓ ప్రశ్నకు ఆయన గురువారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

# తొలి విడతలో కాంగ్రెస్ హవా



## తొలి విడతలో 90శాతంపైగా కాంగ్రెస్ సర్పంచ్‌లు

- ప్రజల మద్దతు అనూహ్యంగా ఉంది
- కాంగ్రెస్ ఘన విజయంపై పిసిసి చీఫ్ హర్షం

హైదరాబాద్,డిసెంబర్11 (అక్షరం న్యూస్)

రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం.. ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.ప్రజాప్రభుత్వం పట్ల ప్రజలు మరోమారు విశ్వాసం ప్రకటించారని అన్నారు. ఇది తమకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చిందని అన్నారు. ఇందుకు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల తొలి విడతలో.. కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించిందన్నారు. మొదటి విడత ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో

మిగతా 2వ పేజిలో..

- 90శాతం సర్పంచ్ స్థానాల్లో పాగా
- అత్యధిక సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్ మద్దతుదారులు

హైదరాబాద్,డిసెంబర్11(అక్షరం న్యూస్)

స్థానిక ఎన్నికల తొలి విడతలో కాంగ్రెస్ సత్తా చాటింది. అనేక గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాదించారు. దాదాపు 90శాతం స్థానాల్లో విజయ ఢంకా ఎగురేశారు. తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ పక్రియ కొనసాగుతుండగా, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అద్భుతమైన విజయాన్ని నమోదు చేసి తమ హవాను చాటారు. మొత్తం 4,231 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరగ్గా, వెలువడుతున్న తొలి ఫలితాల్లో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇదిలా ఉండగా.. గురువారం సాయంత్రం సమయానికి వెలువడిన ఫలితాలు ఇలా ఉన్నాయి... కాంగ్రెస్: 1733, బీఆర్ఎస్ 721, బీజేపీ 133 ఇతరులు 311 స్థానాల్లో గెలుపొందారు.90 శాతం స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్ నాయకులు దీనిని ప్రజాపాలనకు ప్రజలు ఇచ్చిన ఆమోదంగా అభివర్ణించారు. పంచాయతీ ఎన్నికలలో భాగంగా తొలి విడత పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. తొలి విడతలో 3,834 సర్పంచ్, 27,628 వార్డ్ మెంబర్ స్థానాలకు పోలింగ్



జరిగింది. సాధారణ ఎన్నికలతో పోల్చితే సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్ల నుంచి భారీ స్పందన

వచ్చింది. ఒక్కో జిల్లాల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ జరిగిన స్థానాలతో పాటు, ఎన్నికలు ఏకగ్రీవమైన ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులదే పైచేయిగా ఉంది. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకగ్రీవమైన 45 సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ ఏకంగా 32 స్థానాలను దక్కించుకుంది. నల్గొండ జిల్లాలో 17, సూర్యాపేట జిల్లాలో 5, యాదాద్రి

మిగతా 2వ పేజిలో..

## హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ప్రవాస భారతీయుడు

**ఉదయ్ నాగరాజు ఎన్నికపై కెటిఆర్ అభినందనలు**

హైదరాబాద్,డిసెంబర్11(అక్షరం న్యూస్)

బ్రిటన్ ఎగువ సభ హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ప్రవాస భారతీయుడు ఉదయ్ నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సం దర్భంగా ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా ఆయన ప్రస్థానాన్ని కొనియాడారు. ఇంగ్లండ్ రాజు చేతుల మీదుగా హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా నామినేట్ అయినందుకు ఉదయ్ నాగరాజు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానన్నారు. యూకేలో పబ్లిక్ ఆఫీస్ కోసం పోటీ చేయడం దగ్గరి నుంచి మొదలుకొని.. నేడు ఈ అరుదైన గౌరవం దక్కించుకోవడం వరకు ఆయన ప్రయాణం

మిగతా 2వ పేజిలో..




## కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ భేటీ

- ఇటీవలి తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌పై వివరణ
- మెస్సీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం

న్యూఢిల్లీ,డిసెంబర్11(అక్షరం న్యూస్)

'మెస్సీ గోట్ ఇండియా టూర్' కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో మాట్లాడారు. ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు. ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరు అవుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా కాబట్టి నన్ను కూడా ఒక అతిథిగా పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదు. ప్రముఖ క్రీడాకారుడు

వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఇస్తున్నాం. దిల్లీలో కలిసిన అందరినీ ఈ కార్యక్రమానికి రావాలని పిలిచానని



తెలిపారు. ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల

మిగతా 2వ పేజిలో..

## లోక్‌సభలో ఈ-సిగరెట్ దుమారం

**అనురాగ్ ఠాకూర్ ప్రస్తావన..స్పీకర్ ఆగ్రహం**

న్యూఢిల్లీ,డిసెంబర్11పార్లమెంట్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ఎంపీ.. సభా పరిసరా ల్లోనే ఈ-సిగరేట్ తాగినట్లు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. లోక్ సభలో ఆయన ఈ విషయాన్ని స్పీకర్ ఓం బిర్లా ముందు ప్రస్తావించారు. అయితే ఆ ఈ-సిగరేట్ తాగిన వ్యక్తిపై చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ బిర్లా పేర్కొన్నారు. ఇలా ఎవరు చేసినా సహించేది లేదన్నారు. ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చా రు. ప్రశ్నోత్తరాల సమయంలో సప్లిమెంటరీ అడిగిన సమయంలో బీజేపీ ఎంపీ ఆ విషయాన్ని గుర్తు చేశారు. సభలో ఈ-సిగరెట్లకు అనుమతి ఉందా అని ఎంపీ అనురాగ్.. స్పీకర్ బిర్లాను అడిగారు. లేదు అని ఆయన సమాధానం ఇచ్చారు. అయితే గత కొన్ని రోజుల నుంచి టీఎంసీ ఎంపీ సభలో ఈ-సిగరేట్ తాగుతున్నట్లు ఎంపీ ఠాకూర్ ఆరోపించారు. ఆ ప్రతిపక్ష ఎంపీపై చర్యలు తీసుకోవాలని అనేకమంది బీజేపీ సభ్యులు డిమాండ్ చేశారు. భారీగా నినాదాలు రావడంతో.. సభ్యుల్ని స్పీకర్ బిర్లా శాంతపరిచారు. హుందాగా వ్యవహరించాలన్నారు.ఒకవేళ ఏదైనా లిఖితపూర్వక ఫిర్యాదు నమోదు చేస్తే, అప్పుగు ఆ ఎంపీపై చర్యలు తీసుకుంటానన్నారు. కొన్నేళ్ల క్రితమే ఇండియాలో ఈ-సిగరేట్లను నిషేధించారు. అయితే సోషల్ మీడియా పుకార్ల ప్రకారం.. టీఎంసీ ఎంపి మహువా మైత్రి.. పార్లమెంట్‌లో ఈ-సిగరేట్లు తాగుతున్నట్లు తెలిసింది.

## కృత్రిమమేధకు మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు

- మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల వెల్లడి

బెంగుళూరు,డిసెంబర్11 భారత్‌లోని కృత్రిమమేధ వ్యవస్థకు తగిన రీతిలో మైక్రోసాఫ్ట్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల తెలిపారు. క్లోడ్ కంప్యూటింగ్ వ్యవస్థను కూడా మైక్రోసాఫ్ట్ మరింత పటిష్టం చేసేందుకు పనిచేస్తున్నట్లు చెప్పారు. మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల ఇవాళ బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. లక్షలాది మంది భారతీయులకు కృత్రిమ మేధపై శిక్షణ ఇవ్వనున్నట్లు




మిగతా 2వ పేజిలో..

## చైనా సరిహద్దు వెంట ఘోర రోడ్డు ప్రమాదం

- లోయలో పడ్డ ట్రక్కు..22మంది దుర్మరణం
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

న్యూఢిల్లీ,డిసెంబర్11 దేశంలో ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా అరుణాచల్‌ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఇండో - చైనా సరిహద్దు వెంబడి ఉన్న హుయులియాంగ్ - చగ్లగామ్ రహదారిపై ఈ ఘటన జరిగింది. అస్సోంలోని టిన్సుకియా జిల్లాకు చెందిన రోజు వారి కూలీలను తీసుకువెళ్తున్న ఓ ట్రక్కు మార్గమధ్యలో ఈ ప్రమాదానికి గురైనట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో ట్రక్కులో ఉన్న 22 మంది కూలీలు చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. వాస్తవానికి ఈ ఘటన సోమవారం అంటే మూడు రోజుల క్రితం జరిగింది. ఈ ప్రమాదం నుంచి

మిగతా 2వ పేజిలో..



## అజ్ఞాతం వీడిన నోబెల్ శాంతి గ్రహీత మచాడో

- నార్వేలో ప్రత్యక్షమై..మద్దతుదారులకు అభివాదం
- తల్లి తరపున ఓస్లోలో అవార్డు స్వీకరించిన కూతురు

న్యూఢిల్లీ,డిసెంబర్11 ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, వెనెజువెలా విపక్ష నేత మరియా కొరినీ మచాడో అజ్ఞాతం వీడారు. దాదాపు ఏడాది పాటూ అజ్ఞాతంలో ఉన్న ఆమె తాజాగా నార్వేలో ప్రత్యక్షమయ్యారు. నార్వేలోని ఓ హోటల్ వద్ద బహిరంగంగా కనిపించారు. ఈ మేరకు తన మద్దతుదారులకు అభివాదం చేశారు. కాగా, ఈ ఏడాది నోబెల్ బహుమతి మచాడోను

మిగతా 2వ పేజిలో..

# తొలి విడతలో కాంగ్రెస్ హవా

➤ మొదటి పేజీ తరువాయి

జిల్లాలో 10 ఏకగ్రీవ స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయ డంకా మోగించారు. మొదటి విడతలో 3,834 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరగ్గా, కౌంటింగ్ పక్రియ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. బ్యాలెట్ పత్రాల లెక్కింపు మ్యాన్యువల్‌గా జరుగుతున్నందున, మేజర్ గ్రామ పంచాయతీల్లో ఫలితాలు వెల్లడికావడానికి కొంత ఆలస్యం అవుతోంది. ఎంత ఆలస్యమైనా ఈరోజే ఉప సర్పంచ్ ఎన్నికను కూడా పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఈ ఎన్నికల్లో దాదాపు 79.15శాతం పోలింగ్ నమోదైంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవాలు నిర్వహించకుండా పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ దాదాపు ప్రశాంతంగా ముగిసింది.. క్యూ లైన్ లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు అధికారులు.. పోలింగ్ కేంద్రం ఆవరణలో మధ్యాహ్నం 1 గంటలోపు ఉన్న వారికి టోకెన్లు జారీ చేసి ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బ్యాక్స్ లను సీల్ చేశారు.. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ పక్రియ ప్రారంభం అయ్యింది. మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపు చేపట్టారు.. సర్పంచ్, వార్డు మెంబర్ల బ్యాలెట్ పత్రాలు వేరు చేసి, కట్టలు కట్టే పక్రియ కొనసాగించారు.. అత్యధికంగా యాదాద్రి జిల్లాలో 87.93 శాతం పోలింగ్. మెదక్ జిల్లాలో 86 శాతం పోలింగ్ నమోదు. వరంగల్ జిల్లాలో 81.2 శాతం పోలింగ్ నమోదు. ములుగు జిల్లాలో 73.57 శాతం, హన్మకొండలో 75.6 శాతం, జనగాంలో 71.96 శాతం పోలింగ్ నమోదు. సూర్యాపేట జిల్లాలో 87.77 శాతం పోలింగ్ నమోదు. నల్గొండ జిల్లాలో 81.63 శాతం పోలింగ్ నమోదు. నిర్మల్ జిల్లాలో 79.81 శాతం పోలింగ్ నమోదు. ఆదిలాబాద్‌లో 69.10 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మంచిర్యాల జిల్లాలో 77.34 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. వరంగల్ జిల్లాలో 81.2? ఓటింగ్ నమోదు.. 1గంటకు పోలింగ్ కేంద్రాల ప్రధాన గేట్లకు తాళాలు.. పోలింగ్ బూత్ ల వద్ద బారులు తీరిన ఓటర్లు.. ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా మధ్యాహ్నం 1గంట వరకు 84.2 శాతం పోలింగ్ నమోదు.. 10 నుంచి 12 శాతం ఓటర్లు క్యూ లైనల్లోనే.. 1గంట వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.. భద్రాచలం, సారపాక మేజర్ పంచాయతీలో ఇంకా బారులు తీరిన ఓటర్లు.. గేట్లు వేసి లోపల ఉన్న వారికి ఓటింగ్‌కు అవకాశం ఇచ్చారు. ఖమ్మం జిల్లా మంచుకొండ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏసీపీ రమణమూర్తిని పోలింగ్ ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు.

సిద్దిపేట జిల్లా ములుగు (మం) బహిలంపూర్ గ్రామంలో పోలీసులకు, గ్రామస్థుల మధ్య వాగ్వాదం.. జరిగింది. పోలింగ్ కేంద్రం వద్దకి గుంపులు గుంపులుగా రావొద్దన్న పోలీసులు.. ప్రశాంతంగా నడుస్తున్న పోలింగ్ సరళిని పోలీసులు చెడగొడుతున్నారని గ్రామస్థుల ఆగ్రహం. వ్యక్తం చేశారు.

పెద్దపల్లి జిల్లా మంథని మండలం తోటగోపాయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మదరవేన పర్వతాలు యాదవ్ ను మంథని సీఐ రాజు ఇంటి లోపల నుంచి బయటకు ఈడ్చుకుంటూ వచ్చి లాఠీతో తీవ్రంగా దాడి చేసినట్లు గ్రామ ప్రజలు ఆరోపించారు. ఈ సందర్భంగా బాధితుడు పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ తాను నిన్న రాత్రి మంథని నుంచి ఇంటికి వస్తుండగా లక్కేపూర్ గ్రామానికి చెందిన కొంతమంది తన ద్విచక్ర

వాహనానికి అడ్డు వచ్చి నాతో గోడవ పడి దాడి చేశారని తెలిపారు. తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో రుద్రంగి మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.. ప్రజల స్పందన చూస్తే మొదటి విడత జరుగుతున్న ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారన్న ధీమా.. రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాం.. పదేళ్లపాటు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చింది.. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మెట్ పై హరీష్ రావు కేటీఆర్ తెలంగాణకు పేరు వస్తే ఎందుకు ఇంత కడుపు మంట.. తెలంగాణ సబ్బండ వర్గాలు అభివృద్ధి కోరుకుంటే, దుబాయ్ వాట్సప్ గ్రూపుల ద్వారా విష ప్రచారం చేయడం, ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం సరైనది కాదన్నారు.

శంషాబాద్‌లో బ్యాలెట్ పత్రాన్న చింపేసిన వ్యక్తిపై కేసు నమోదు అయ్యింది. శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ పరిధిలోని బురుజు గడ్డ తండాలో పోలింగ్ కేంద్రంలో ఉదయం ఓటు వేసేందుకు వచ్చిన వ్యక్తి బ్యాలెట్ పత్రాన్ని చించి వేశారు. ఈ ఘటనలో ఎలక్షన్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామంలో ఎన్నికల సరళిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశీలించారు. ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణం లో తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని అన్నారు. ఐఐటీ గౌహతిలో థర్డ్ ఇయర్ చదువుతున్న అశ్విత.. ఓటు వేయడానికి ఐఐటీ గౌహతి నుంచి కంది గ్రామానికి వచ్చి ఓటు వేసింది.తొలి విడత పంచాయతీ ఎన్నికలు వేములవాడ నియోజకవర్గంలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వేములవాడ అర్బన్ మండలం అనుపురంలో తన తల్లిని గెలిపించాలని ఓటర్లను వేడుకుంటున్న యువతి పలువురిని ఆకర్షిస్తుంది. మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ ప్రస్తుతం ఊపందుకుంది. అనుపురం గ్రామంలో ఎస్సీ మహిళ స్థానానికి ముగ్గురి మధ్యలో తీవ్ర పోటీ ఉంది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి బారులు తీరారు. గజ్వేల్ మండలం అక్కారంలో ప్రలోభాల పర్వం.. కారులో తరలిస్తున్న రూ. 2.25 లక్షలు పట్టుకున్న పోలీసులు.. జగదేవ్ పూర్ సర్పంచ్ అభ్యర్థి డబ్బుగా పోలీసుల అనుమానం.. జనకం పెట్ గ్రామాంలో పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించిన కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి.. పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుంది.. ఒంటి గంటగంటకు క్యూలైన్లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పిస్తాం.. అన్నారు.

## తొలి విడతలో 90శాతంపైగా కాంగ్రెస్ సర్పంచ్‌లు

➤ మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలుపొందడం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు విడుదల చేసిన ప్రకటనలో అభిప్రాయ పడ్డారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో, పార్టీ తరపున ఎన్నికల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. నిరంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమన్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో, ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్‌కు మరింత అనుకూలంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజాపాలన సంక్షేమం– అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని, ప్రజా పాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని మహేశ్‌గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం, గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరిగేందుకు కారణమైందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత విస్తృతంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం, గ్రామ పాలనా వ్యవస్థలో నూతన దిశకు సంకేతం అని వ్యాఖ్యానించారు. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచిందని.. గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.

## హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యుడిగా ప్రవాస భారతీయుడు

➤ మొదటి పేజీ తరువాయి

ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. కొత్త బాధ్యతల్లో మీకు అంతా మంచే జరగాలని, మరిన్ని విజయాలు సాధించాలని కేటీఆర్ ఆకాంక్షించారు. ఉదయ్ నాగరాజు స్వస్థలం సిద్దిపేట జిల్లా కొహెడ మండలం శనిగరం. సామాన్య మధ్య తరగతి కుటుంబంలో హనుమంత రావు–నిర్మలాదేవి దంపతులకు జన్మించారు. ఆయన వరంగల్, హైదరాబాద్‌లో చదువుకున్నారు. బ్రిటన్‌లోని ప్రముఖ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ లండన్‌లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పీజీ చేశారు. ఆయన ఏఐ ప్రభావాన్ని ముందే పసిగట్టి ఏఐ పాలసీ లాబ్స్ పేరుతో థింక్ ట్యాంక్‌ని నెలకొల్పారు. అలాగే, అంతర్జాతీయ స్థాయిలో వక్తగా పేరుపొందారు. ఇక హౌస్ ఆఫ్ లార్డ్స్‌కు సభ్యులను ప్రధాని సలహా మేరకు ఇంగ్లండ్ రాజు నామినేట్ చేస్తుంటారు. రాజకీయ పార్టీలు, స్వతంత్ర కమిటీ, ప్రజల నుంచి సైతం నామినేషన్లు వస్తుంటాయి. నైపుణ్యం, అనుభవం, దేశానికి చేసిన సేవ ఆధారంగా హౌస్ ఆఫ్ లార్డ్స్‌కి ఎంపిక చేస్తారు. బ్రిటన్ హౌస్ ఆఫ్ లార్డ్స్ పని చట్టాలను రూపొందించడం, ప్రభుత్వాన్ని పర్యవేక్షించడం, తదితర అంశాలపై చర్చించడం వంటి విధులు నిర్వహిస్తుంది.

## సర్పంచ్ ఎన్నికను బహిష్కరించిన గ్రామస్థులు

కామారెడ్డి,డిసెంబర్11 తెలంగాణలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలవగా.. మధ్యాహ్నం 1 గంటల వరకు ముగిసాయి. ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే పోలింగ్ నేపథ్యంలో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొనగా కామారెడ్డిలోని ఓ గ్రామంలో మాత్రం ప్రజలు ఎన్నికలను బహిష్కరించారు. దీంతో ఆ గ్రామంలో సర్పంచ్ ఎన్నికకు బ్రేక్ పడినట్లైంది. జిల్లాలోని రామారెడ్డి మండలం చిన్న గోకుల్ తండా వాసులు ఎన్నికలను బహిష్కరించారు. తమకు సమాచారం ఇవ్వకుండా పెద్ద గోకుల్ తండా వాసులు సర్పంచ్‌ను ఏకగ్రీవం చేసుకున్నారని గ్రామస్తులు నిరసనకు దిగారు. పెద్ద గోకుల్ తండా వాసిని వేలం పాట ద్వారా ఏకగ్రీవం చేసుకున్నారని చిన్న గోకుల్ తండా వాసులు ఆరోపిస్తున్నారు. ఇందుకు నిరసనగా చిన్న గోకుల్ తండా వాసులు ఓట్లు వేయకుండా తండాల్లోనే ఉండిపోయారు. తమకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయలని వారు డిమాండ్ చేస్తున్నారు. మరి చిన్న గోకుల్ తండా వాసుల డిమాండ్ పట్ల అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

## కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ భేటీ

➤ మొదటి పేజీ తరువాయి



రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపారు. ఉదయం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధక్షులు మల్లికార్జునఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో సమావేశమయ్యారు. ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలు, గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన అంశాలను వారి దృష్టి తీసుకెళ్లారు. గ్లోబల్ సమ్మిట్‌ను ఏ విధంగా విజయవంతం చేశామనే అంశాలపై చర్చించారు. దిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్‌తో పాటు పార్టీకి చెందిన పలువురు ఎంపీలు వారితో భేటీ అయ్యారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై సోనియా, రాహుల్, ప్రియాంకలకు సీఎం రేవంత్ వివరించినట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమిట్, పెట్టుబడుల వివరాలను సోనియాకు ఆయన వివరించినట్లు తెలిసింది.

## కృత్రిమమేధకు మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు

➤ మొదటి పేజీ తరువాయి

తెలిపారు. భారత్‌లో పెట్టుబడి పెట్టడం ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు. ఉత్తమైన మౌళిక సదుపాయాల్ని కల్పించనున్నట్లు చెప్పారు. సుమారు 17.5 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు సత్యానాదెళ్ల తెలిపారు. ఆసియా ఖండంలోనే మైక్రోసాఫ్ట్‌కు చెందిన అత్యంత భారీ పెట్టుబడి ఇదేఅని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా క్లౌడ్ ఎ÷–లాట్‌ఫామ్ విస్తృతంగా వ్యాపిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్ తెలిపారు. అజూర్ కంప్యూటర్ వ్యవస్థపై వర్క్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 70 కన్నా ఎక్కువ సంఖ్యలో డేటా సెంటర్లు ఉన్నాయన్నారు. భారత్‌లోనూ మైక్రోసాఫ్ట్ సెంటర్లు పెరుగుతున్నట్లు ఆయన చెప్పారు. గిట్‌హబ్ లో 2030 నాటికి ఇండియా నెంబర్ వన్‌గా మారుతుందని ఆయన అంచనా వేశారు. భారత్‌లో జియోతోనూ భాగస్వామ్యం ఉందన్నారు. 2026లో కొత్త డేటా సెంటర్ ప్రాంతం ఆపరేషనల్‌గా మారనున్నట్లు నాదెళ్ల చెప్పారు. దక్షిణమధ్య భారతంలో కొత్త డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోనున్నట్లు నాదెళ్ల పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సుమారు రెండు కోట్ల మంది భారతీయులకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు నాదెళ్ల తెలిపారు. ప్రభుత్వానికి చెందిన ఈ–శ్రమ్ ప్రోగ్రామ్ ద్వారా అసంఘటిత కార్మికులను ఏఐతో చైతన్యపరచవచ్చు అన్నారు. భారత్‌లోని ప్రతి వ్యక్తిని, ప్రతి సంస్థను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని నాదెళ్ల పేర్కొన్నారు.

## చైనా సరిహద్దు వెంట ఘోర రోడ్డు ప్రమాదం

➤ మొదటి పేజీ తరువాయి

ఓ కార్మికుడు గాయాలతో బయటపడి పట్టణానికి చేరుకున్నాడు. అతడు ఇచ్చిన సమాచారం వల్లనే ఈ విషాద ఘటన గురించి పోలీసులకు తెలిసింది. గాయపడ్డ ఆ కార్మికుడి మెరుగైన చికిత్స కోసం అస్సాంకు తరలించారు. ప్రమాద ఘటన గురించి అంజావ్ జిల్లా డిప్యూటీ కమిషనర్ మిల్లో కొజిన్ ధృవీకరించారు. ప్రమాదంపై మాట్లాడుతూ.. ఈ ఘటన అంతర్జాతీయ సరిహద్దుకు 45 కిలోమీటర్ల దూరంలో, సముద్ర మట్టానికి దాదాపు 10 వేల అడుగుల ఎత్తులో ఉందన్నారు. ఇప్పటి వరకు 17 మృతదేహాలను వెలికి తీసినట్లు తెలిపారు. రెస్క్యూ టీమ్ సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మిలో కొజిన్ వెల్లడించారు.

## తల్లికోసం విదేశం నుంచి తనయుడు రాక

జగిత్యాల,డిసెంబర్11 తల్లిని గెలిపించేందుకు ఓ కుమారుడు ఆస్ట్రేలియా నుంచి వచ్చి మరీ ఓటు వేశాడు. కరీంనగర్ జిల్లా కోరుట్ల మండలం సంగెం గ్రామంలో చీటి స్వరూప బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచి అభ్యర్థిగా పోటీ చేశారు. ఆమె కుమారుడు ఆస్ట్రేలియాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. తల్లిని సర్పంచిగా గెలిపించేందుకు ఈ నెల 4 న ఆస్ట్రేలియా నుంచి వచ్చి ప్రచారం చేపట్టి ఈరోజు ఓటు వేశారు. దీంతో గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. తల్లి కోసం వచ్చినందుకు అతడిని స్నేహితులు అభినందించారు.

## తెలంగాణలో అఖండ టిక్కెట్ ధరల పెంపు

ఉత్వర్వులను తిరస్కరించిన హైకోర్టు

హైదరాబాద్,డిసెంబర్11 నందమూరి బాలకృష్ణ నటించిన 'అఖండ 2: తాండవం' మూవీ రిలీజ్ డేట్ ఏ మూహూర్తంలో ప్రకటించారో కానీ.. వరుసగా అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి. తాజాగా ఈ మూవీకి హై కోర్టు మరో షాక్ ఇచ్చింది. మరికొన్ని గంటల్లో మూవీ రిలీజ్ కావాల్సి ఉండగా.. ప్రీమియం షోకు ధరల పెంపుపై ప్రభుత్వ జీవోను హైకోర్టు సస్పెండ్ చేసింది. అంతే కాదు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు, సినీ నిర్మాణ సంస్థకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నేటికి వాయిదా వేసింది. ఇటీవల రేవంత్ సర్కార్ స్పెషల్ షోతో పాటు టికెట్లు ధరలు పెంచుతూ జారీ చేసిన జీవోను కోర్టు రద్దు చేసింది. అఖండ -2 మూవీకి డిసెంబర్ 12 నుంచి 14 వ తేదీ వరకు టికెట్ ధరలు పెంచుకోవచ్చునని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవల అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.

## అజ్ఞాతం వీడిన నోబెల్ శాంతి గ్రహీత మచాడో

➤ మొదటి పేజీ తరువాయి

వరించిన విషయం తెలిసిందే. బుధవారం నార్వే రాజధాని ఓస్లోలో ప్రదానోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మచాడో హాజరుకాలేదు. దీంతో ఆమె కుమార్తె నోబెల్ బహుమతిని స్వీకరించారు. ఇక ఈ కార్యక్రమం జరిగిన కొన్ని గంటల్లోనే మచాడో అజ్ఞాతం వీడి పబ్లిక్‌లోకి వచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. వెనెజువెలాలో మదురో నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా అనేక ఏళ్లుగా సాగుతున్న ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమానికి మచాడో సారథ్యం వహిస్తున్నారు. ఆమె బెదిరింపులను ఎదుర్కోవడమే కాక అరెస్టు కూడా అయ్యారు. ప్రయాణ నిషేధాలను, రాజకీయ వేధింపులను ఎన్నో ఎదుర్కొన్నారు. ఇన్ని కష్టాలను తట్టుకుని కూడా ఆమె వెనెజువెలాలోనే ఉండి ఉక్కు మహిళగా గుర్తింపు పొందారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో ఆమె పోటీ చేయకుండా నిషేధం విధించారు. తమదే నిజమైన విజయమని ప్రతిపక్షం ప్రకటించుకున్నప్పటికీ మదురో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రతిపక్షాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలతో మచాడో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రురాలైన మచాడో 2013లో సహవ్యవస్థాపకురాలిగా వెంటే వెనెజువెలా పేరిట ఓ రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి దాని జాతీయ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు.

## నితిన్ గడ్కరీతో కామారెడ్డి ఎమ్మెల్యే భేటీ

### కామారెడ్డి పట్టణంలో ఔటర్ రింగ్ రోడ్డు కోసం వినతి

న్యూఢిల్లీ,డిసెంబర్11 కామారెడ్డిలో అభివృద్ధి పనులు లక్ష్యంగా ఢిల్లీ వెళ్లిన స్థానిక బిజెపిఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి వరుసగా కేంద్రమంత్రులను కలుస్తున్నారు. బుధవారం అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన ఎమ్మెల్యే గురువారం నితిన్ గడ్కరీని కలిశారు. కామారెడ్డి పట్టణంలో ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు నియోజకవర్గంలోని రహదారుల విస్తరణకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి దిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రానికి నలువైపులా 54 కిలో మీటర్ల మేర పొడవైన రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. లింగాపూర్ స్టేజీ నుంచి వైద్య కళాశాల, మైనార్టీ గురుకుల కళాశాల మీదుగా జాతీయ రహదారి వరకు నాలుగు వరుసల రోడ్ల విస్తరణకు రూ.40 కోట్ల నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. భిక్కనూరు మండల కేంద్రం నుంచి తిప్పాపూర్, తలమడ్ల మీదుగా రాజంపేట వరకు రెండు వరుసల రోడ్డుకు రూ.18 కోట్లు మంజూరు చేయాలన్నారు. కామారెడ్డి పట్టణంలో పాత బస్టాండు నుంచి జాతీయ రహదారి వరకు రోడ్డు విస్తరణ నిమిత్తం రూ.8 కోట్ల నిధులు అవసరమని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పాల్వంచమర్రి నుంచి మాందాపూర్ మీదుగా భిక్కనూరు వరకు రెండు వరుసల రోడ్డు విస్తరణకు రూ.24 కోట్లు విడుదల చేయాలని కోరారు.

## ఒక్క ఓటుతో గెలిచిన మహిళ

ఆదిలాబాద్,డిసెంబర్11 స్థానిక సంస్థల ఎన్నికల్లో కేవలం ఒక్క ఓటతో 'ఆమె'ను గెలుపు వరించింది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని వివాదాస్పద గ్రామమైన పరందొలి గ్రామ పంచాయతీ సర్పంచిగా రాఠోడ్ పుష్పలత కేవలం ఒక్క ఓటుతో ప్రత్యర్థి దీలిప్ కాటేపై గెలిచినట్లు రిటర్నింగ్ అధికారి వెంకటస్వామి ప్రకటించారు. ఈ గ్రామ పంచాయతీలో మొత్తం 873 ఓటర్లు ఉన్నారు. ఏడుగురు అభ్యర్థులు బరిలో నిలిచారు. కాటే దీలిప్‌కు 101 ఓట్లు రాగా, పుష్పలతకు 102 ఓట్లు పోలయ్యాయి. దీంతో ఒక్క ఓటు తేడాతో ఆమెకు విజయం దక్కింది. పంచాయతీ అభివృద్ధికి తాను కృషి చేస్తామని పుష్పలత పేర్కొన్నారు.

# 21న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల**

పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 11 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత సూచించారు. తొలుత ఈ నెల 13న నిర్వహించాల్సిన లోక్ అదాలత్‌ను పంచాయతీ ఎన్నికల దృష్ట్యా 21వ తేదీకి మార్చినట్లు ఆమె తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, మోటార్ వెహికిల్స్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ కేసులు మరియు కుటుంబ తగాదాలతో సహా అనేక రకాల కేసులను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం కల్పించారు. కక్షిదారులు ఈ ఉచిత న్యాయ పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకుని, కోర్టు వెలుపల తమ కేసులను రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి కోరారు. ఈ ప్రక్రియ ద్వారా ఒకసారి రాజీ చేసుకున్న కేసులపై అపీల్, రివిజన్ వంటివి ఉండవని, తద్వారా సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే అవసరం తప్పుతుందని, మానసిక ప్రశాంతత లభిస్తుందని వివరించారు. కాగా, ఈ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు జిల్లా న్యాయ




సేవాధికార సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందని సంస్థ కార్యదర్శి వి.భవాని తెలిపారు. కోర్టు పరిధిలో లేని ఫిర్యాదుదారులు సైతం ఈ లోక్ అదాలత్‌లో తమ కేసులను పరిష్కరించుకోవచ్చని,దీని కోసం వారు నేరుగా హాజరు కానవసరం లేకుండా వాట్సాప్ కాల్ ద్వారా తమ అంగీకారాన్ని తెలియజేసి కేసులను ముగించుకునే సౌలభ్యాన్ని కల్పించినట్లు పేర్కొన్నారు. తమ కేసు రాజీ పడదగినదా కాదా అనే సమాచారం కోసం, అలాగే న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేనివారు అర్హత ఉంటే కోర్టు తరపున ఉచిత న్యాయ సహాయం పొందడానికి న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలని న్యాయమూర్తులు ప్రజలను కోరారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించిన పోస్టర్లను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ భవాణి, జిల్లా అదనపు మరియు పోక్సో న్యాయమూర్తి శ్రీమతి కుంచం స్వప్న రాణి, జూనియర్ సివిల్ జడ్జి మంజులతో కలిసి ఆవిష్కరించారు

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు క్లిష్ట శస్త్రచికిత్సలు విజయవంతం



- **ఆధునిక ల్యాప్రోస్కోపీతో ప్రాణాలు కాపాడిన వైద్యబృందం**
- **అభినందించిన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్**

పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 11 అక్షరం న్యూస్

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మరింత ఆధునీకృతం అవుతున్నాయి. తాజాగా జరిగిన రెండు క్లిష్ట శస్త్రచికిత్సలను ఆసుపత్రి వైద్య బృందం విజయవంతంగా నిర్వహించడం స్థానికుల్లో విశ్వాసం పెంచుతోంది.తుర్కల మద్దికుంటకు చెందిన 33 ఏళ్ల మహిళ కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించారు. డాక్టర్ సాయి ప్రసాద్ పర్యవేక్షణలో నమోదు చేసిన ఆమెకు చేసిన స్కానింగ్ పరీక్షల్లో 'అపెండిసైటిస్'గా నిర్ధారణ కావడంతో అత్యవసరంగా ల్యాప్రోస్కోపిక్ విధానంలో శస్త్రచికిత్స విజయవంతంగా జరిపారు.ఇక కూనారంకు చెందిన 21 ఏళ్ల యువకుడు రెండు సంవత్సరాలుగా కుడి వైపు





కడుపునొప్పితో బాధపడుతూ ఉండగా, అన్ని పరీక్షలు చేయగా 'గాల్ బ్లాడర్ స్టోన్స్'గా తేలింది. వెంటనే స్పందించిన వైద్య బృందం ల్యాప్ కోలాసిస్టెక్టమీ సర్జరీని అత్యాధునిక పద్ధతిలో పూర్తి చేసింది.ఈ రెండు శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందంలోని డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విష్ణు చంద్రిక, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రామం, డాక్టర్ స్వాతి, అలాగే రేడియాలజీ విభాగం వైద్యులు డాక్టర్ సుప్రియ, డాక్టర్ సంధ్యారాణిని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.ఆధునిక సాంకేతికతతో ప్రభుత్వ ఆసుపత్రిలో క్లిష్ట శస్త్రచికిత్సలు సైతం విజయవంతంగా జరుపుతున్నందున ప్రజలు ఈ సేవలను విశ్వాసంతో వినియోగించుకోవాలని సూపరింటెండెంట్ శ్రీధర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో 13 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం



కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 11/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణంలోని బొమ్మల గుడి లో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని 10 సంవత్సరాలుగా సోమవారం రోజున మాత్రమే అన్నదానం కార్యక్రమం నిర్వహించేదని ఈ కార్యక్రమాన్ని నిత్య అన్నదాన సత్రం గా గత మూడు సంవత్సరాల నుండి సేవాదాతల సహకారంతో మూడు సంవత్సరాలు పూర్తి చేసుకొని డిసెంబర్ 12 తేదీతో నాలుగో సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామని సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిస్తున్న ఆలయ ట్రస్ట్ నిర్వాహకులు అయినా కొండూరి కుటుంబ సభ్యులకు దాతలకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుడు వీరారెడ్డి కుటుంబాన్ని పమర్శించిన ప్రణవ్

కరీంనగర్/హుజురాబాద్/డిసెంబర్ 11/అక్షరం న్యూస్: మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన గుజ్జ వీరారెడ్డి ఇటీవల అనారోగ్య కారణంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి వీఆర్రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ నేరెళ్ల మహేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బంగారం, వెండి ధరల దూకుడు

**రెండు లక్షలకు చేరువలో కిలో వెండి**



న్యూఢిల్లీ,డిసెంబర్11 దేశీయంగా బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. వెండి దూకుడు మామూలుగా లేదు. కిలో వెండి ధర రూ.1,95,400 మార్కును చేరుకొని రూ.2 లక్షల దిశగా దూసుకెళు తోంది.అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో వీటి ధరలు పెరిగాయి. మార్కెట్ అంచనాలకు అనుగుణంగా రేట్లలో కోత ఉన్నప్పటికీ.. భవిష్యత్ వడ్డీ రేట్ల కోతపై అనిశ్చితి కొనసాగుతోంది. దీంతో బంగారం ధరలు స్వల్ప మొత్తంలో పెరగ్గా.. వెండి మాత్రం సరికొత్త గరిష్ఠాలను తాకింది. అంతర్జాతీయ విపణిలో స్పాట్‌గోల్డ్ ఔన్సు 4,216 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. వెండి ఔన్సు 62 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో గురువారం మధ్యాహ్నం నాటికి 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,000గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 1,19,350 పలుకుతోంది. కిలో వెండి ధర రూ.1,95,400 మార్కును చేరుకొని రూ.2 లక్షల దిశగా దూసుకెళుతోంది.

# నరసాపురం వరకు వందేభారత్ పొడిగింపు

చెన్నై,డిసెంబర్11 చెన్నై సెంట్రల్-విజయవాడ మధ్య నడుపుతున్న వందే భారత్ రైళ్లను పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం వరకు తాత్కాలికంగా పొడిగించారు. ఈ మేరకు దక్షిణ రైల్వే విడుదల చేసిన ప్రకటనలో... నెం.20677 చెన్నై సెంట్రల్-నరసాపురం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 15 నుంచి జనవరి 11వ తేది వరకు చెన్నై సెంట్రల్‌లో ఉదయం 5.30 గంటలకు బయల్దేరి 7.05 గంటలకు రేణిగుంట, 8.29 గంటలకు నెల్లూరు, 9.43 గంటలకు ఒంగోలు, 11.08 గంటలకు విజయవాడ(÷ఎతితీజాజీలిజీటజీ), మధ్యాహ్నం 12.29 గుడివాడ, 1.14 గంటలకు భీమవరం టౌన్, 2.10 గంటలకు నరసాపురం చేరుకుంటుంది.మరుమార్గంలో, నెం.20678 నరసాపురం-చెన్నై సెంట్రల్ వందే భారత్ ఈ నెల 17 నుంచి జనవరి 11వ తేది వరకు నరసాపురం (ఔజీసజీబజూబీసజీప)లో మధ్యాహ్నం 2.50 గంటలకు బయల్దేరి 3.19 గంటలకు భీమవరం టౌన్, సాయంత్రం 4.04 గంటలకు గుడివాడ, 4.50 గంటలకు విజయవాడ, 6.29 గంటలకు ఒంగోలు, రాత్రి 7.39 గంటలకు నెల్లూరు, 9.50 గంటలకు రేణిగుంట, 11.45 గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటుందని దక్షిణ రైల్వే తెలిపింది.

# గడ్డి కోయాలను పొలం కోసిన తర్వాత కాల్చడం పంటకు నష్టం

- **హుజురాబాద్ డివిజన్ వ్యవసాయ అధికారి. జి సునీత**



కరీంనగర్/ఇల్లందకుంట/డిసెంబర్ 11/అక్షరం న్యూస్:

ఇల్లందకుంట మండలంలోని మల్యాల , లక్ష్మాజిపల్లి గ్రామాలలో వరి కోత అయిన పంట పొలాలలో హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి సునీత గురువారం క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కోతల తర్వాత ఉన్న గడ్డిని కోయకాలను కాల్చడం వలన భూమిలోని ఆర్గానిక్ కర్బనమ్ తగ్గి పంటకు ఉపయోగపడే సూక్ష్మ జీవులు నశించి ఎరువులను మొక్క గ్రహించడం తగ్గిపోతుంది అని తెలిపారు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 2 బస్తాలను చల్లి వరి కోయకాలను భూమిలో కలియ దున్నినట్లైతే పంట వ్యర్థాలు త్వరతగతిన మురుగుతాయి అని తెలిపారు. అలాగే ప్రొఫైల్ వాడి కూడా పంట వ్యర్థాలను కుల్లింప చేయొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ గారు, వ్యవసాయ విస్తరణ అధికారి సంపత్ యాదవ్ గారు, రైతులు పాల్గొన్నారు.

# గౌడ సహకార సంఘం అధ్యక్షుడుగా సురేష్ గౌడ్




పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 11 అక్షరం న్యూస్

పెద్దపల్లి గౌడ పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా భూషణవేన సురేష్ గౌడ్ ను సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడుగా తిర్రి సుధాకర్ గౌడ్, డైరెక్టర్లుగా రేగుంట రమేష్, భూషణవేన రాజయ్య, తిర్రి రఘు, బబ్బిలి శంకరయ్య, కాయల శ్రీనివాస్, కెక్కెర్ల రవి, రేగుంట సురేష్ గౌడ్, భూషణవేన వేణు, రేగుంట ప్రభాకర్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు సంఘం సభ్యులు పాల్గొన్నారు. కాగా తమ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు అధ్యక్షుడు సురేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతం చేయడానికి, సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు

# మల్యాల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు..

- **మల్యాల బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీను,పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ లో చేరిక.**
- **కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రణవ్..**



కరీంనగర్/ఇల్లందకుంట/డిసెంబర్ 11/అక్షరం న్యూస్:

ఈ నెల 17న జరిగే గ్రామ పంచాయతీ మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి అధిక స్థానాలు వచ్చేలా కృషి చేయాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.గురువారం రోజున ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆలూరి శ్రీను,పలువురు బిఆర్ఎస్,బీజేపీ నాయకులు పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పని చేసే ప్రభుత్వం అధికారంలో ఉందని,అధికార పార్టీకి ఓటు వేయడం ద్వారా అభివృద్ధికి దోహదపడే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్యాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఇంట్లో ఈ మూలికలను తప్పనిసరిగా నిల్వ చేసుకోవాలి.. ఎందుకంటే..?

మనకు తరచూ వచ్చే చిన్నపాటి అనారోగ్య సమస్యలకు మన ఇంట్లోనే ఉండే పలు పదార్థాలు పనిచేస్తాయి. అందుకు గాను ఇంగ్లిష్ మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు. ఈ క్రమంలోనే కొన్ని ఆయుర్వేద మూలికలను కూడా ఇంట్లో తయారుగా ఉంచుకుంటే ఇంకా ఎంతో ఫలితం ఉంటుంది. అలాంటి మూలికల్లో శొంఠి, పిప్పళ్లు, మిరియాలు మొదటి స్థానంలో నిలుస్తాయని చెప్పవచ్చు. ఇవి మనకు అందించే ఆరోగ్య ప్రయోజనాలు వెలకట్టలేనివని చెప్పవచ్చు. అయితే ఈ మూడింటినీ విడివిడిగా కాకుండా అన్నింటినీ చూర్ణంగా చేసి కలిపి కూడా నిల్వ చేసుకోవచ్చు. దీన్నే త్రికటు చూర్ణం అని కూడా పిలుస్తారు. ఈ మూడు మూలికలను పొడిగా చేసి కలపాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని సీసాలో నిల్వ చేయాలి. దీన్ని త్రికటు చూర్ణంగా చెబుతారు. అయితే ఈ త్రికటు చూర్ణం మనకు అనేక లాభాలను అందిస్తుంది. దీంతో పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు.



### శ్వాసకోశ సమస్యలకు..

త్రికటు చూర్ణాన్ని మనం ఇంట్లో తయారు చేసుకోవచ్చు. లేదా సమయం లేదని భావిస్తే మనకు మార్కెట్‌లోనూ ఇది ఆయుర్వేద మందుల షాపుల్లో లభిస్తుంది. దాన్ని కూడా కొని తెచ్చి ఉపయోగించవచ్చు. కానీ వీలైతే ఇంట్లోనే సహజసిద్ధంగా దీన్ని తయారు చేసుకోవడం మంచిది. ఇక ఈ చూర్ణం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులు నయం అవుతాయి. దీన్ని కచ్చితంగా ప్రతి ఒక్కరూ ఇంట్లో నిల్వ చేసుకోవాలి. త్రికటు చూర్ణం మూడు భాగాలు, ఒక భాగం వాము, యాలకులు, ఉప్పు, నేతిలో వేయించిన ఇంగువ చూర్ణం తీసుకుని అన్నింటినీ కలపాలి. అందులో కాసీ భస్మం కలపాలి. తగినంత నిమ్మరసం పోసి ఎండలో ఎండబెట్టాలి. తరువాత చూర్ణం చేసి ఉదయం, సాయంత్రం ఒక టీస్పూన్ చొప్పున సేవించాలి. కడుపునొప్పి, అగ్ని మాంద్యం, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే త్రికటు చూర్ణం, త్రిఫల చూర్ణం, తగినంత సైంధవ లవణం కలిపి రోజుకు రెండు సార్లు అరటీస్పూన్ చొప్పున తీసుకోవాలి. పొడిదగ్గు, కళ్లె దగ్గు, జలుబు తగ్గుతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

### జీర్ణ సమస్యలకు..

త్రికటు చూర్ణం మూడు భాగాలు, వాము, సైంధవ లవణం, జీలకర్ర, నేతిలో వేయించిన ఇంగువ చూర్ణాలను ఒక్కొక్క భాగం వంతున కలిపి భోజనం మొదటి ముద్దలో కలిపి తింటుండాలి. దీని వల్ల కడుపునొప్పి, కడుపు ఉబ్బరం, త్రేన్పులు, విరేచనాలు తగ్గుతాయి. అన్ని రకాల జీర్ణ సమస్యలను తగ్గించుకోవచ్చు. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మెరుగ్గా పనిచేస్తుంది. అలాగే రోజుకు ఒకసారి అరగ్లాస్ వేడి నీటిలో ముప్పాతిక స్పూన్ త్రికటు చూర్ణం, పావు స్పూన్ జీలకర్ర చూర్ణం, ఒక టీస్పూన్ ఉప్పు కలిపి తగినంత నిమ్మరసం కలిపి తాగుతుంటే కడుపు నొప్పి, నడుం నొప్పి, ఒళ్లు నొప్పులు, మలబద్దకం, అగ్ని మాంద్యం, అజీర్ణం, అరుచి, వికారం వంటి సమస్యలు తగ్గుతాయి.

### రక్తహీనతకు..

రెండు గరువింద గింజల ఎత్తు త్రికటు చూర్ణాన్ని పరిశుభ్రమైన నీటిలో కలిపి వడగట్టి నాలుగైదు చుక్కల వంతున ముక్కు రంధ్రాల్లో వేసుకుంటుంటే జలుబు, ముక్కు దిబ్బడ, తలబరువు, సైనస్, కంటి సమస్యలు తగ్గుతాయి. అదేవిధంగా ఒక భాగం జాజికాయ, లవంగాల చూర్ణాలను, మూడు భాగాల త్రికటుచూర్ణం, త్రిఫల చూర్ణాలకు కలిపి ఇందులో శుద్ధ లోహ భస్మాన్ని తొమ్మిది భాగాలు కలిపి ఉంచుకుని, ఐదారు చిటికెల వంతున రోజుకు రెండు సార్లు తేనెతో కలిపి తీసుకుంటే రక్తవృద్ధి జరుగుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఇలా త్రికటు చూర్ణం మనకు ఎంతో మేలు చేస్తుంది. అయితే భస్మాలను వాడితే ఆయుర్వేద వైద్యులను సంప్రదించడం మంచిది.

# రోబోతో జట్టు కట్టి సరళతరమైన సర్జరీ



వంద మందుగోళీలకు కొరుకుడుపడని రోగం.. ఒక్క శస్త్రచికిత్సకు లొంగుతుంది. ఆ ఆపరేషన్ హస్తవాసి గల వైద్యుడు చేస్తే.. ఏ పరేషానూ ఉండదు. అన్ని రంగాల్లోనూ సాంకేతికత కొత్తపుంతలు తొక్కుతున్న ఈ రోజుల్లో రోబోటిక్ సర్జరీలు వైద్య విధానంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టాయి. అయితే ఈ రోబోటిక్ సర్జరీలు ఏయే చికిత్సల్లో చేస్తారు? దీనివల్ల రోగులకు, వైద్యులకు కలిగే లాభాలేంటి? ఓపెన్ సర్జరీలు, ల్యాపరోస్కోపిక్ పద్ధతిన చేసే సర్జరీలకు రోబోటిక్ పద్ధతిలో జరిపే సర్జరీలకు గల తేడా ఏంటి? తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

సాధారణంగా ఏదైన జబ్బు చేసినప్పుడు మొదట ఔషధాలతో చికిత్స అందిస్తారు. కొన్ని రకాల రుగ్మతలకు అంటే క్యాన్సర్ లాంటి వ్యాధులకు, శరీరం లోపల ఏర్పడిన గడ్డలు లేదా కణితులకు, కిడ్నీ, కాలేయం, గుండె తదితర సమస్యలున్న రోగులకు చాలా సందర్భాలలో ఆపరేషన్‌లు చేయాల్సి వస్తుంది. గతంలో ఈ ఆపరేషన్‌ల కోసం రోగి శరీరంపై పెద్ద పరిమాణంలో కోత పెట్టి సర్జరీ చేసేవారు. దీనివల్ల రోగికి తీవ్రమైన నొప్పి కలిగేది.

అంతేకాదు శస్త్రచికిత్స సమయంలో అధిక రక్తస్రావం అయ్యేది. అందుకని ఆపరేషన్ ఉందంటే ముందుగానే బ్లడ్ యూనిట్లు అందుబాటులో ఉంచుకోవాలని రోగి కుటుంబ సభ్యులకు సూచించేవారు వైద్యులు.

సర్జరీ తరువాత శరీరంపై కోత పెట్టిన ప్రదేశంలో ఏర్పడే మరక జీవితాంతం ఉండిపోయేది. అంతే కాకుండా రోగి కోలుకునేందుకు రోజులు, వారాల సమయం పట్టేది. రోజుల తరబడి రోగి దవాఖానలో ఉండాల్సి వచ్చేది.

ఈ కారణంగా రోగితోపాటు వారి కుటుంబ సభ్యులు కూడా పనులు మానుకుని దవాఖాన చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇలా రకరకాల ఇబ్బందులు ఉండేవి.

కాలక్రమంలో వైద్య రంగంతోపాటు శస్త్రచికిత్సా పద్ధతుల్లోనూ విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే పది, పదిహేను సంవత్సరాల క్రితం ల్యాపరోస్కోపీ విధానం అందుబాటులోకి వచ్చింది. దీంతో ఆపరేషన్ సమయంలో పెద్ద పెద్ద కోతల నుంచి ఉపశమనం లభించింది. కేవలం శరీరంపై చిన్నపాటి రంధ్రాలు చేసి వాటి ద్వారా వైద్య పరికరాలను పంపించి ఆపరేషన్‌లు చేయడం మొదలైంది. అయితే ఈ విధానం అన్ని రకాల చికిత్సలకు, అన్ని సందర్భాలలో సాధ్యం కాదు. ఇదిలా ఉండగా తాజాగా రోబోటిక్ సర్జరీలు అందుబాటులోకి వచ్చాయి.

ఈ రోబోటిక్ అనేది శస్త్రచికిత్సల్లోనే విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. పాతకాలం నాటి ఓపెన్ సర్జరీల వల్ల రోగం నయమైనప్పటికీ సర్జరీ వల్ల చేసిన గాయం మానడానికి సమయం పట్టేది. ఇందులో నొప్పి కూడా ఎక్కువగానే ఉంటుంది.

ఓపెన్ సర్జరీలో ఆపరేషన్ తరువాత కుట్లు వేస్తారు. ఆ కుట్లు ఆరడానికి కొంత సమయం పట్టేది. కొంతమందిలో కుట్లు వేసిన ప్రదేశంలో చీము పట్టడం, ఇన్‌ఫెక్షన్లు రావడం వంటి సమస్యలు తలెత్తేవి. అంతేకాకుండా రోగి కట్లు విప్పడానికి మరోసారి దవాఖానకు రావల్సి వచ్చేది.

ఈ విధంగా ఓపెన్ సర్జరీల్లో రోగి కోలుకునేందుకు కొంత సమయం పట్టేది. అదే ల్యాపరోస్కోపిక్ పద్ధతిలో అయితే శరీరంపై పెద్ద పరిమాణంలో కోత పెట్టడం తప్పింది. చిన్నపాటి రంధ్రాలు చేసి వాటి ద్వారానే రోగికి సర్జరీ చేస్తారు. దీని వల్ల రక్తస్రావం సమస్య ఉండదు.

ముఖ్యంగా రోగి త్వరగా కోలుకోవడమే కాకుండా నొప్పి కూడా పెద్దగా ఉండదు.

### అన్ని కోణాల్లో అసాధ్యం..

ల్యాపరోస్కోపీ పద్ధతిలో సర్జరీలను చేతితో చేసినంత సులభంగా చేయలేం. చేతివేళ్లకు ఉన్న వెసులుబాటు ల్యాపరోస్కోపీ పరికరాలకు ఉండదు. కొన్ని రకాల కోణాల్లో ల్యాపరోస్కోపీ పరికరాలు తిరగవు. ఉదాహరణకు పెల్విక్ రీజన్ అనేది చాలా ఇరుకుగా ఉంటుంది. ఇందులో ల్యాపరోస్కోపీతో సర్జరీ చేయాలంటే 5నుంచి 6 గంటల సమయం పడుతుంది. అదే కాలేయ మార్పిడి సర్జరీకి దాదాపు 12 గంటల సమయం పడుతుంది.

ఈ సర్జరీలు చేసే సమయంలో సర్జన్‌లు గంటల తరబడి నిల్చుని ఆపరేషన్‌లు చేయాల్సి ఉంటుంది.

### వైద్యులపై ఒత్తిడి

ల్యాపరోస్కోపీ పద్ధతిలో శస్త్రచికిత్సలు చేసినప్పుడు వైద్యులు గంటల తరబడి నిలబడాల్సి వస్తుంది. దీనివల్ల వైద్యుడి భుజాలు, వెన్ను, మెడపై తీవ్రమైన ఒత్తిడి పడుతుంది.

ఫలితంగా జాయింట్ పెయిన్, భుజాల నొప్పి, కాళ్లల్లో వారికోసిస్, సర్వైకల్ స్పాండిలోసిస్, బ్యాక్ పెయిన్ వంటి సమస్యలు వైద్యులను పీడిస్తాయి. ఇలాంటి పరిస్థితులను రోబొటిక్ పద్ధతుల ద్వారా అధిగమించవచ్చు.

### డాక్టర్లకు ఉపశమనం

రోబోటిక్ పద్ధతిలో రోబో యంత్రానికి ఆర్మ్స్ ఉంటాయి. అది యంత్రం కనుక అలసిపోదు. ఎంతసేపైనా ఏ పొజిషన్‌లో అయినా ఉండగలదు. అదే వైద్యులు గంటల సమయం పాటు ఒకే పొజిషన్‌లో ఉండలేరు.

సర్జరీ సమయంలో రోగి శరీరంపై చిన్న చిన్న రంధ్రాలు చేసి రోబో పరికరాలను అమర్చడం జరుగుతుంది. ఆ తరువాత రోబో కంట్రోల్ అనేది వైద్యుడి చేతిలో ఉంటుంది. వైద్యుడు కుర్చీలో కూర్చుని సులభంగా రోబోను ఆపరేట్ చేస్తూ సర్జరీ నిర్వహిస్తాడు.

వైద్యుడు తన చేతితో కంట్రోలర్‌ను ఎలా తిప్పితే రోగి శరీరంలో అమర్చిన రోబో ఆర్మ్స్ అలా తిరుగుతాయి. దీనివల్ల వైద్యులు ఎలాంటి శారీరక ఒత్తిడీ లేకుండా సునాయాసంగా శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తిచేయగలుగుతారు.

# చిన్న పిల్లల్లో డయాబెటిస్.. ప్రారంభ లక్షణాలు ఇవే!



ఇంటర్నెట్ డెస్క్: డయాబెటిస్ అనేది అన్ని వయసుల వారిని ప్రభావితం చేసే వ్యాధి. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ప్రతి సంవత్సరం రోగుల సంఖ్య పెరుగుతోంది. వృద్ధులు మాత్రమే కాదు, చిన్నపిల్లలు కూడా వివిధ కారణాల వల్ల డయాబెటిస్‌ను ఎదుర్కొంటున్నారు. డయాబెటిస్ తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుంది. అందువల్ల, డయాబెటిస్ ప్రారంభ లక్షణాలను తెలుసుకోవడం ముఖ్యం. కాబట్టి, పిల్లలలో ఏ లక్షణాలను గమనించాలో ఇప్పుడు తెలుసుకుందాం..

### అధిక దాహం:

మధుమేహం ఉన్నవారికి తరచుగా అధిక దాహం వేస్తుంది. దీని వలన నీటి వినియోగం పెరుగుతుంది. మీ బిడ్డ ఎక్కువ నీరు తాగుతుంటే మీరు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు అంటున్నారు.

### అధిక మూత్ర విసర్జన:

పిల్లల్లో మధుమేహం మరొక ముందస్తు హెచ్చరిక సంకేతం అధిక మూత్ర విసర్జన. ఈ లక్షణం కనిపిస్తే, వెంటనే అప్రమత్తంగా ఉండాలని నిపుణులు అంటున్నారు. ఈ స్థితిలో, గ్లూకోజ్ మూత్రం ద్వారా విసర్జించబడుతుంది. ఇది క్రమంగా పిల్లలలో తీవ్రమైన నిర్జలీకరణానికి దారితీస్తుంది. ఇది చివరికి మూత్రపిండాల పనితీరును ప్రభావితం చేస్తుందని నిపుణులు అంటున్నారు.

### అధిక ఆకలి:

ఇది పిల్లలలో కనిపించే మరొక లక్షణం. వారి శరీరంలో గ్లూకోజ్ లేకపోవడం వల్ల ఆకలిగా అనిపించవచ్చు. వైద్యుల ప్రకారం, అధిక ఆకలి మంచిది కాదు. అందువల్ల, ఈ లక్షణం కనిపించినట్లయితే వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.

### అస్పష్టమైన దృష్టి:

పిల్లలలో అస్పష్టమైన దృష్టి మధుమేహం లక్షణం. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు ఇది సంభవిస్తుంది. దీని వలన కంటి లెన్స్ ఉబ్బిపోయి సరిగ్గా దృష్టి కేంద్రీకరించడం కష్టమవుతుంది.

### బరువు తగ్గడం:

పిల్లల్లో డయాబెటిస్‌కు ఇది కూడా ఒక ప్రధాన లక్షణం. ఆరోగ్యంగా ఉన్న పిల్లలు బరువు తగ్గడం చాలా ఆందోళన కలిగిస్తుందని నిపుణులు అంటున్నారు. పిల్లలకు ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే అప్రమత్తంగా ఉండటం ఉత్తమం. ఇంకా, సమీపంలోని వైద్యుడిని సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు శరీరంలో కనిపించే సంకేతాలు ఇవే.!



ఇంటర్నెట్ డెస్క్: అధిక కొలెస్ట్రాల్ అనేది చాలా సాధారణమైన ఆరోగ్య సమస్యలలో ఒకటి. ఈ సమస్య అనేక ఇతర తీవ్రమైన వ్యాధులకు దారితీస్తుందని నిపుణులు అంటున్నారు. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు, మనం వాటిని ముందుగానే గమనించలేము. దీనివల్ల గుండె సమస్యలు సహా అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు అంటున్నారు. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడానికి కారణాలు, లక్షణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### కొలెస్ట్రాల్ అంటే ఏమిటి?

కొలెస్ట్రాల్ అనేది రక్తంలో ఉండే మైనపు లాంటి పదార్థం. మన శరీరాలకు కొలెస్ట్రాల్ అవసరం. కణాల నిర్మాణం, విటమిన్ డి, హార్మోన్ల ఉత్పత్తిలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని నిపుణులు అంటున్నారు. అయితే, కొలెస్ట్రాల్ స్థాయిలు చాలా ఎక్కువగా ఉంటే, అది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

సాధారణంగా, శరీరంలో రెండు రకాల కొలెస్ట్రాల్ ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్. అధిక స్థాయిలో చెడు కొలెస్ట్రాల్ ధమనులలో ఫలకాలు ఏర్పడటానికి కారణమవుతుందని, ఇది గుండె జబ్బులు, స్ట్రోక్‌కు దారితీస్తుందని నిపుణులు అంటున్నారు. అయితే.. మంచి కొలెస్ట్రాల్ గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

అధిక కొలెస్ట్రాల్ స్థాయిల లక్షణాలు:– ఛాతీ నొప్పి, కాళ్ళలో నొప్పి లేదా తిమ్మిరి, చర్మ మార్పులు, తలతిరగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, వాపుజి, హృదయ స్పందన రేటులో మార్పులు, దవడ నొప్పి, మెడ వెనుక భాగంలో నొప్పి, టైప్ 2 డయాబెటిస్, ఊబకాయం వంటి కొన్ని ఆరోగ్య పరిస్థితులు అధిక కొలెస్ట్రాల్ ప్రమాదాన్ని పెంచుతాయని నిపుణులు అంటున్నారు. ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉన్న ఆహారం తినడం, తగినంత శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువగా మద్యం సేవించడం వంటి జీవనశైలి కారకాలు కూడా అధిక కొలెస్ట్రాల్ ప్రమాదాన్ని పెంచుతాయి. అధిక కొలెస్ట్రాల్‌ను నివారించడానికి ఆరోగ్యకరమైన ఆహారం (కరిగే ఫైబర్, ఒమేగా–3 కొవ్వులు), క్రమం తప్పని వ్యాయామం, బరువు నియంత్రణ, ట్రాన్స్ ఫ్యాట్స్ తగ్గించడం, ప్రాసెస్ చేయబడిన ఆహారాలకు దూరంగా ఉండటం, ధూమపానం మానేయడం వంటి జీవనశైలి మార్పులు అవసరం. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయని నిపుణులు అంటున్నారు.

## అభివృద్ధిపై నమ్మకం ఉంచి గెలిపించండి,మరుసకట్ల ఇందిరా....





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ డిసెంబర్ /11(అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ నాయకులు బాబురావు సతీమణి మరస కట్ల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా ఇందిరా,కత్తెర గుర్తుపై పోటీ చేస్తున్నారు, కుటుంబం నుంచి గత 20 సంవత్సరాలుగా పార్టీకి విధేయులుగా ఉంటూ 5 ఎకరాల భూమిని గ్రామానికి ఇచ్చిన ఘనత కుటుంబాన్నిదే అంటూ, ఈ సందర్భంగా తెలియజేశారు, మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మెయిన్ రోడ్డు నుంచి వైరా చెరువ కు పోయే రెండు కిలోమీటర్ల రోడ్డును వేయిస్తానని గ్రామా ప్రజలకు అన్నివేళ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## మొట్లపల్లి గ్రామ సర్పంచిగా తులా మనోహర్ రావు

కాల్వ శ్రీరాంపూర్ / పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 11 /అక్షరం న్యూస్:



మండలంలోని స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ హవా కొనసాగుతుంది. మొత్తం 24 గ్రామాలు ఉండగా 23 గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపొందారు మండలంలోని మొట్లపల్లి గ్రామ సర్పంచ్ గా తుల మనోహర్ రావు 473 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు మొత్తం 10 వార్డులు ఉండగా 9 వార్డులు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు. ఇక్కడ సొంత పార్టీకి చెందిన వారే పోటీ పడగా ప్రత్యర్థి పార్టీ అభ్యర్థితో పాటు సొంత పార్టీ అభ్యర్థిని ఎదురుకొని కుల మనోహర్ రావు 473 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం గమనార్హం. మనోహర్ రావు గెలుపుతో మోట్లపల్లి గ్రామంలో సంబరాలు అంబరాన్ని అంటాయి.

## ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి...

- **కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి నన్ను గెలిపిస్తుంది, సర్పంచ్ అభ్యర్థి తిరుమల రావు...**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)

గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలే నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని రెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మోదుగు తిరుమలరావు మీడియాతో మాట్లాడారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సర కాల వ్యవధిలోనే పేద ప్రజలకు అందవలసిన ఆరు గ్యారెంటీలను చేరవేశ క్రమంలో వందకు వంద శాతం ఫలితం సాధించిందని రాబోయే కాలంలో కూడా మీరందరూ మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా తెలియజేశారు. మీరందరూ నన్ను గెలిపిస్తే గ్రామంలో ఉన్న రెండు కిలోమీటర్ల పొలాల రోడ్లను వేయిస్తానని, గ్రామంలో ఇల్లు లేని వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని, ఎమ్మెల్యే మట్ట రాగమయి ఆశీర్వాదంతో, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి రవి సారథ్యంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.

## ఆశన్నపల్లి సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ మద్దతు అభ్యర్థి గెలుపు



కాల్వ శ్రీరాంపూర్ / పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 11 / అక్షరం న్యూస్: మండలంలోని ఆశన్నపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి ఆశన్నపల్లి గ్రామ సర్పంచ్ గా గాజుల మోహన్ విజయం సాధించారు ఈ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి ఘనంగా సంబరాలు చేసుకున్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో గురువారం సాయంత్రం నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు పాస్టర్ రాజా హేబెల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ క్రిస్మస్ కేక్ కట్ చేసి, క్రైస్తవ సహోదర సహోదరులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ

"క్రిస్మస్ పండుగ అంటే ప్రేమ, సంతోషం, సేవ అనే మూడు పవిత్రమైన విలువల ప్రతిరూపం. ఈ పర్వదినం ప్రతి క్రైస్తవ సోదర సోదరికి శాంతి, ఆనందం, క్షేమం చేకూర్చాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్రైస్తవ మత పెద్దలు, సంఘ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ పెద్దల్లి ప్రకాష్ ముస్తఫా తదితరులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# గ్రామాభివృద్ధి కోసం ఉంగరం గుర్తుకు ఓటేయండి..



- గుగులోత్ జానకిరాం ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి...
- టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

- స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో విస్తృత ప్రచారం..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 11 (అక్షరంన్యూస్)

కొత్తగూడెం నియోజకవర్గం, సుజాతనగర్ మండలం,సీతంపేట బంజర గ్రామ పంచాయతి సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న గుగులోత్ జానకిరాం ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ సొసైటీ చైర్మన్ మండే. వీరహనుమంతరావు, యువజన నాయకులు అబీద్,కోటేష్, కోటి మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## సర్పంచ్ బరిలో విద్యావంతుడు...

- ఎమ్మెస్సీ, పీజీ పూర్తిచేసిన మోదుగు నాగేశ్వరరావు...
- బిఆర్ఎస్ పరిపాలనే నా విజయానికి నాంది...





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/డిసెంబర్/ 11 (అక్షరంన్యూస్)

తల్లాడమండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్, అభ్యర్థి విద్యావంతుడు గ్రామాన్ని మరింత అభివృద్ధి పదంలో నడిపించేందుకు సర్పంచ్ బరిలో సిద్ధంగా ఉన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో, బిఆర్ఎస్ నాయకులు బద్దం కోటిరెడ్డి ఆధ్యంలో సుమారుగా 11 కోట్ల వ్యాయామంతో రెడ్డిగూడెం నుంచి నారాయణపురం వరకు రోడ్డు నిర్మాణం, ఆరు లక్షల భయంతోనే వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయటం, తెలంగాణ రాష్ట్రంలోని స్టేట్ అవార్డు రావడం, ఎకరం న్నార విస్తీర్ణంలో పల్లె ప్రకృతి వనం, ఈ విధంగా చెప్పుకుంటూ పోతే గ్రామంలో చేసిన పల్లె అభివృద్ధి విషయానికి నాంది పలుకుతాయని, మరొకసారి గ్రామ ప్రజల అవకాశం ఇస్తే గ్రామంలో మరికొన్ని అభివృద్ధి పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామ ప్రజలందరూ కూడా అమూల్యమైన ఓటు ముద్రను కత్తెర గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని ఓటర్ల మహాశయులను అభ్యర్థించారు.

## కాల్వ శ్రీరాంపూర్ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు



కాల్వ శ్రీరాంపూర్ / పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 11 / అక్షరం న్యూస్:

మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి కాల్వ శ్రీరాంపూర్ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి బంగారి రమేష్ 366 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు ఈ సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి ఘనంగా సంబరాలు చేసుకున్నారు

## తొలిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువకుడు



కాల్వ శ్రీరాంపూర్ / పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 11/ అక్షరం న్యూస్:గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రానికి చెందిన యువకుడు ఎనగంటి ప్రశాంత్ తన మొదటి ఓటు హక్కును వినియోగించుకున్నాడు ఈ సందర్భంగా మాట్లాడుతూ బుల్లెట్ తో సాధించలేనిది బ్యాలెట్ తో సాధించవచ్చని అన్నారు భారత రాజ్యాంగం ఓటు హక్కును కల్పించిందని అందువల్ల ప్రతి ఒక్క పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న మహాకూటమి అభ్యర్థి....





- గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడమే నా లక్ష్యం....
- వారసత్వపు రాజకీయాలు పోవాలి మా కూటమి సర్పంచ్ అభ్యర్థి ఎముకపాటి శ్రీదేవి....

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ డిసెంబర్/ 11 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామానికి చెందిన ఎముకపాటి శ్రీదేవి మహాకూటమి అభ్యర్థిగా తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు, గత 30 సంవత్సరాలుగా వారసత్వం రాజకీయాలు

చేస్తూ, ప్రజలను మభ్యపెడుతూ గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులను సైతం పక్కన పెట్టి, వారసత్వపు



రాజకీయాలకు స్వస్తి పలకాలని ఉద్దేశంతోనే ఉంగరం గుర్తుపై సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని తెలియజేశారు. గ్రామంలో ఉన్న వాటర్ సమస్య, వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థపై, నా తక్షణ కర్తవ్యం గా భావించి గ్రామంలో మిగిలి ఉన్న సిసి రోడ్లను సైతం పూర్తి చేస్తానని,నన్ను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే అతి తక్కువ కాలంలోనే పనులు చేస్తానని, కొంతమంది నాయకులు గ్రామానికి వచ్చిన లక్షలను సహితం పక్కనపెట్టి చెప్పాలి గ్రామంలో పరిపాలన జరగకుండా ఆపుతున్నారని అలాంటి రాజకీయాలకు మా మహాకూటమి అతీతమని ఇచ్చిన హామీలను నెరవేర్చ దిశగా ఉంటానని మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎముకపాటి అప్పారావు, మాగంటి శ్రీనివాసరావు, పోట్రు శీను, మువ్వ మల్లికార్జునరావు, దొబ్బల సత్యనారాయణ, కన్నెగంటి శేషగిరి, మాజీ ఎంపీటీసీ కోపల కనకయ్య, రాయల రామారావు, కాప వీర కృష్ణారావు, తదితరులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.





## గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాల

# సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్

- ఎన్నికల బందోబస్తు పర్యవేక్షణ... పోలింగ్ ప్రక్రియ పై ఆరా..

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంథని మండలం గుంజపడుగు, నాగారం, చిల్లపల్లి, వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణ, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సదుపాయాలను పరిశీలించారు. ఓటింగ్ తరువాత, కౌంటింగ్ ప్రక్రియ, ఫలితాల వెల్లడి తరువాత కూడా ఎలాంటి అవాంఛనియా సంఘటనలు, గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, శాంతియుతంగా సాగుతున్నదా అనే అంశంపై ప్రత్యక్షంగా ఆరా తీసిన కమిషనర్, పోలింగ్ అధికారులతో మాట్లాడి అవసరమైన సూచనలు



అందించారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సందర్భంలో ఓటర్లతో కూడా కమిషనర్ మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఎన్నికల శాంతి భద్రత కోసం పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, ఓటర్లు భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

## ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడిన రామగుండం పోలీస్ కమిషనర్




జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంథని మండలం గుంజపడుగు ప్రాంతంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడి ఆమె ఓటర్ గుర్తింపు వివరాలు, వార్డ్ సమాచారం తెలుసుకున్నారు. ఓటు ఎక్కడ పోలింగ్ బూత్ లో వినియోగించుకోవాలో తెలపడం జరిగింది. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే అక్కడున్న పోలీసు సిబ్బందిని సహాయం చేస్తారని సూచించారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు, ప్రతి ఓటరు స్వేచ్ఛగా, భయభ్రాంతులు లేకుండా ఓటు వేయడానికి సమగ్రంగా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు.

## స్వర్ణకార సంఘం సమస్యలపై రాజ్ ఠాకూర్‌కు వినతిపత్రం



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని స్వర్ణకార సంఘం ప్రతినిధులు బెంగాలీ వర్కర్ల కారణంగా స్థానిక స్వర్ణకారులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలపై గురువారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘ ప్రతినిధులు వివరించిన సమస్యలను ఎమ్మెల్యే శ్రద్ధగా విని స్పందించారు.

ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ స్థానిక స్వర్ణకారుల వృత్తి రక్షణ తన బాధ్యత అని పేర్కొంటూ, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభిస్తానని తెలిపారు. అవసరమైన అన్ని అధికారులతో చర్చించి సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే స్పందనతో స్వర్ణకార సంఘం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు .

## మడిపల్లి సర్పంచిగా అడిగొప్పుల రాణి



కాల్వ శ్రీరాంపూర్ / పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 11 /అక్షరం న్యూస్:మండలంలోని మడిపల్లి గ్రామ సర్పంచ్ గా అడిగొప్పుల రాణి గెలుపొందారు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి అడిగోప్పుల రాణి సర్పంచిగా పోటీ చేశారు గురువారం వెలువడిన ఫలితాలలో గ్రామంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు తమకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు

## ఇప్పలపల్లె సర్పంచిగా రామచంద్ర రెడ్డి గెలుపు



కాల్వ శ్రీరాంపూర్ / పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 11 /అక్షరం న్యూస్:మండలంలోని ఇప్పలపల్లె సర్పంచ్ గా జిన్న రామచంద్రారెడ్డి గెలుపొందారు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి జిన్న రామచంద్రారెడ్డి సర్పంచిగా పోటీ చేశారు గురువారం వెలువడిన ఫలితాలలో గ్రామంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు తమకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు


## పోలింగ్ సరళి, లెక్కింపును పర్యవేక్షించిన డిసిపి



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 11 అక్షరం న్యూస్:

రామగిరి మండలలోని గ్రామాల్లో సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నిక ప్రక్రియను జిల్లా డిసిపి రామ్ రెడ్డి, రామగిరి పోలీస్ స్టేషన్ నుంచి సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. అల్లర్లు గొడవలు జరగకుండా సమస్యాత్మక కేంద్రాలలో ముందస్తుగా భద్రతాబలగాలని మోహరించారు. గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలు తీయవద్దని ఆదేశించారు. ఆయన వెంట గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల పిల్లలకు డైనింగ్ హాల్ ఏర్పాటు చేసిన ఎన్టిపిసి



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పికె రామయ్య కాలనీ స్కూల్ లో పిల్లలకు మధ్యాహ్న భోజనం చేయడం కోసం ఎన్టీపీసీ సి ఎస్ ఆర్ వారి ఆధ్వర్యంలో డైనింగ్ హాల్ నిర్మాణ పూర్తి చేశారు. ఈ ప్రభుత్వ పాఠశాల పిల్లలకు మధ్యాహ్న భోజనం కోసం ఎన్టిపిసి నిధ్ర కేటాయించి డైనింగ్ హాల్ లో కుర్చీలు బెంచిలు ఏర్పాటు చేశారు. తొందరలోనే ఎమ్మెల్యే మక్కాన్సింగ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది. ఎన్ టి పి సి ఎస్ ఆర్ అధికారులకు మరియు హెచ్ ఆర్ అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు మడిపల్లి మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## టాస్‌తో గెలుపొందిన ఎల్లారెడ్డిగూడెం సర్పంచ్ అభ్యర్థి



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షర న్యూస్ ) డిసెంబర్ 11 : తొలి దశ స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో గురువారం పోలింగ్ నిర్వహించగా గ్రామంలో మొత్తం 473 ఓట్లు ఉండగా 427 ఓట్లు పోలయ్యాయి. అందులో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గంపల నరసయ్యకు 210 రాగా, స్వతంత్ర అభ్యర్థి గడ్డం జోజికి 210 ఓట్లు పోల్ అయ్యాయి. అందులో 7 ఓట్లు చెల్లకుండా పోయాయి.దింతో ఇద్దరికీ సమానంగా ఓట్లు పోల్ కావడంతో అభ్యర్థులు రీకౌంటింగ్ చేయాలనీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కోరగా ఎన్నికల అధికారులు మళ్లీ కౌంటింగ్ చేయగా మళ్లీ ఇద్దరికీ సమానంగా ఓట్లు పోలైనట్లు అధికారులు లెక్క తెల్చారు.దింతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్నికల నిబంధన మేరకు టాస్ వేయగా స్వతంత్ర అభ్యర్థి గడ్డం జోజి గెలుపొందినట్టు ఎన్నికల అధికారుల ప్రకటించారు.

## పెద్దపల్లి జిల్లాలో 82.27 శాతం పోలింగ్ నమోదు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కలెక్టరేట్ లో మొదటి దశ పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 11 అక్షరం న్యూస్‌బీ

గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, పెద్దపల్లి జిల్లాలో మొదటి విడత 82.27 శాతం పోలింగ్ నమోదైందని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఎన్.ఐ.సి కేంద్రంలో మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న 5 మండలాలకు సంబంధించి ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ స్క్రీన్స్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించి నమోదైన పోలింగ్ శాతం వివరాలను కలెక్టర్ ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మధ్యాహ్నం 1 గంట వరకు పెద్దపల్లి జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న 5 మండలాల పరిధిలో 82.27 శాతం వరకు పోలింగ్ నమోదైందని, లక్షా 18 వేల 346 మంది ఓటర్లు తమ ఓటు హక్కు పంచాయతీ ఎన్నికల్లో వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదీ

మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 11/అక్షరం న్యూస్ :-

కేసముద్రం పోలీస్ స్టేషన్ హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు302, 324 ఐపీసీ కేసులో తీర్పు కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన నేరం సంఖ్య 112/2020 %-% 302, 324 ఆర్/ డబ్ల్యూ 34 ఐపీసీ కేసులో ముగ్గురు నిందితులకు మహబూబాబాద్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది. 2021లో నమోదు చేసిన ఎస్ సి. నెంబర్ ఎస్ సి. 317/2021 కేసుకు సంబంధించి ఈ గురువారం కోర్టు కీలక తీర్పు గురువారంవెలువరించింది.కోర్టు విచారణలో సమర్పించిన ఆధారాలు, సాక్ష్యాల ఆధారంగా ముగ్గురు నిందితులైన ఏ 1 నుండి ఏ 3 కు 302 ఐపీసీ కింద జీవిత ఖైదు, అలాగే 324 ఐపీసీ కింద 1 సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధించింది. అదనంగా ప్రతి ఒక్కరికి రూ. 21,000/- జరిమానా కూడా విధించబడింది. ఈ కేసు విచారణను ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ %డ% సెషన్స్ జడ్జి మొహ్ద్ అబ్దుల్ రఫీ చేపట్టారు.కేసు ట్రయల్ సమయంలో న్యాయపరమైన వ??నలు విజయవంతంగా నిర్వహించిన ప్రజా అభియోగ అధికారులు ( పీపీలు ),శ్రీ గణేశ్ ఆనంద్, ఏపీపీ,చె. వెంకటేశ్వర్లు, పీపీ, జి. వెంకటయ్య, పీపీ కేసు దర్యాప్తును సమర్థవంతంగా నిర్వహించిన అధికారులు,బి. సతీష్,ఎస్సై %-% కేసముద్రంజె. వెంకటరత్నం, సీఐ %-% మహబూబాబాద్ రూరల్ఎస్. రవికుమార్, సీఐ %-% మహబూబాబాద్ రూరర్ల్ లైజన్ పనిని పర్యవేక్షించిన అధికారి,ఎస్సై జీనత్, జిల్లా కోర్ట్ లైజన్ ఆఫీసర్, మహబూబాబాద్తీర్పు సమయంలో కేసు వివరాలు అందజేసిన బ్రీఫింగ్ అధికారులు,జి. మురళిధర్ రాజ్, ఎస్సై,సర్వయ్య, సీఐ %-% మహబూబాద్ రూరల్ వై. సత్యనారాయణ, సీఐ %-% కేసముద్రం,కె. క్రాంతి కిరణ్, ఎస్సై %-% కేసముద్రం కేసుకు సంబంధించిన సి డి ఓ లు:ఎన్. అశోక్ రెడ్డి, హెడ్ కాన్స్టేబుల్ %-% కేసముద్రం టి. దేవా, హెడ్ కాన్స్టేబుల్ %-% మహబూబాబాద్ రూరల్ఈ కేసు దర్యాప్తు, విచారణలో ప్రతి దశలోనూ పోలీసు శాఖ సమన్వయంతో పనిచేసినందుకు కోర్టు అభినందనలు తెలిపింది. నేరం నిరూపణలో కీలకంగా వ్యవహరించిన అధికారులను పోలీస్ సిబ్బందిని ఎస్పీ ప్రశంసించారు.

## ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ: భుజ్ ప్రాజెక్ట్ నుండి 6.6 మెగావాట్ల వాణిజ్య విద్యుత్ సరఫరా ప్రారంభం

- 85 వేల మెగావాట్ల సామర్థ్యానికి చేరువలో ఎన్టిపిసి



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: విద్యుత్ రంగంలో అగ్రగామి సంస్థ ఎన్‌టీపీసీ దాని అనుబంధ సంస్థ ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ గుజరాత్‌లోని 100 మెగావాట్ల హైబ్రిడ్ ప్రాజెక్ట్‌లో భాగంగా 6.6 మెగావాట్ల (విండ్) విద్యుత్ సామర్థ్యానికి వాణిజ్య సరఫరాను ప్రారంభించింది.ప్రస్తుతం ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సమూహం వాణిజ్య విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7,639.075 మెగావాట్లుగా ఉంది. కొత్తగా చేరిన ఈ సామర్థ్యంతో ఎన్ జి ఈ ఎల్ మొత్తం ఉత్పత్తి సామర్థ్యం 7,645.675 మెగావాట్లకు పెరుగుతుందని కంపెనీ దాఖలు చేసిన నియంత్రణ పత్రంలో పేర్కొంది.భుజ్, గుజరాత్‌లోని అయానా రిన్యూవబుల్ పవర్ ఫోర్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తున్న 100 మెగావాట్ల హైబ్రిడ్ ప్రాజెక్ట్‌లోనిది ఈ 6.6 మెగావాట్ల సామర్థ్యం. ఇది ఆయానా రిన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క పూర్తిగా అనుబంధ సంస్థ కాగా, అదే ఓఎన్జిసి ఎన్టిపిసి గ్రీన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త వ్యవస్థలో భాగమని సంస్థ తెలిపింది. ఈ 6.6 మెగావాట్ల సామర్థ్యం డిసెంబర్ 11, 2025 నుండి వాణిజ్య కార్యకలాపాలకు అందుబాటులోకి వస్తుందని ఎన్‌టీపీసీ పేర్కొంది. గుజరాత్‌లోని భుజ్‌లో ఉన్న 100 మెగావాట్ల హైబ్రిడ్ ప్రాజెక్ట్‌లో 6.6 మెగావాట్ల (పవన) పాక్షిక సామర్థ్యం కలిగిన అయానా రెన్యూవబుల్ పవర్ ఫోర్ ప్రైవేట్ లిమిటెడ్, అయానా రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ అనుబంధ సంస్థ, మా జాయింట్ వెంచర్ ఓఎన్జిసి ఎన్టిపిసి గ్రీన్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థ, డిసెంబర్ 11, 2025 నుండి అమలులోకి వచ్చేలా వాణిజ్య కార్యకలాపాలను ప్రకటించింది" అని అది తెలిపింది.దీనితో, ప్రభుత్వ యాజమాన్యంలోని ఎన్టీపీసీ గ్రూప్ యొక్క మొత్తం స్థాపిత మరియు వాణిజ్య సామర్థ్యం 84,931 మెగావాట్లకు పెరుగుతుందని అది తెలిపింది.

# రామగిరి మండలం సర్పంచ్ ఎన్నికలు 77% పోలింగ్

- మండల ఎంపీడీవో బద్రి శైలజ రాణి



రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 10 అక్షరం న్యూస్ :

రామగిరి మండలం గ్రామ పంచాయతీ వారీగా ఓటింగ్ వివరాలు మొత్తం 15 గ్రామ పంచాయతీలకు గాను 1, అదివారంపేట,మొత్తం ఓటర్లు: 1251పోలైన పురుషులు: 508 పోలైన మహిళలు: 510 మొత్తం పోలింగ్: 1018 పురుషుల శాతం: 82% మహిళల శాతం: 81 శాతం మొత్తం శాతం: 81 శాతం 2, బేగంపేట మొత్తం ఓటర్లు: 3188 పురుషులు: 1243మహిళలు: 1295 మొత్తం: 2538 పురుషుల శాతం: 80% మహిళల శాతం: 79 శాతం మొత్తం శాతం: 80 శాతం 3, బుదవారంపేట, మొత్తం ఓటర్లు: 1374పురుషులు:598 మహిళలు: 640మొత్తం: 1238 పురుషుల శాతం: 88 శాతంమహిళల శాతం: 92 శాతంమొత్తం : 904, చందనాపూర్, మొత్తం ఓటర్లు: 1037పురుషులు: 278 మహిళలు: 284మొత్తం: 562 పురుషుల శాతం: 54%మహిళల శాతం: 54మొత్తం శాతం: 545, జల్లారం, మొత్తం ఓటర్లు: 1477పురుషులు: 571 మహిళలు: 602మొత్తం: 1173 పురుషుల శాతం: 81%మహిళల శాతం: 78మొత్తం శాతం: 79%6, కల్వచర్ల, మొత్తం ఓటర్లు: 4504పురుషులు: 1814 మహిళలు: 1834మొత్తం: 3648 పురుషుల శాతం: 82%మహిళల శాతం: 80మొత్తం శాతం: 817, లద్నాపూర్, మొత్తం ఓటర్లు: 1999పురుషులు: 797 మహిళలు: 867మొత్తం: 1664 పురుషుల శాతం: 82%మహిళల శాతం: 85 మొత్తం శాతం: 838, లోంకకేసారం, మొత్తం ఓటర్లు: 487పురుషులు: 211 మహిళలు: 224మొత్తం: 435 పురుషుల శాతం: 88%మహిళల శాతం: 90 మొత్తం శాతం: 899, ముస్త్యాల మొత్తం ఓటర్లు: 1267పురుషులు: 544 మహిళలు: 559మొత్తం: 1103 పురుషుల శాతం: 88మహిళల శాతం: 86% మొత్తం శాతం: 8710, నాగేపల్లి, మొత్తం ఓటర్లు: 2089పురుషులు: 895 మహిళలు: 875మొత్తం: 1770 పురుషుల శాతం: 8మహిళల శాతం: 84మొత్తం శాతం: 8511, నవాబ్‌పేట,మొత్తం ఓటర్లు: 834పురుషులు: 377 మహిళలు: 376మొత్తం: 754 పురుషుల శాతం: 89మహిళల శాతం: 91% మొత్తం శాతం: 9012, పన్నూర్మొ మొత్తం ఓటర్లు: 5545పురుషులు: 1590 మహిళలు: 1461మొత్తం: 3051 పురుషుల శాతం:56మహిళల శాతం: 55% మొత్తం శాతం: 5513, రాజపూర్,మొత్తం ఓటర్లు: 1014

పురుషులు: 458 మహిళలు: 505మొత్తం: 963 పురుషుల శాతం: 95%మహిళల శాతం: 95మొత్తం శాతం: 9514, రత్నాపూర్,మొత్తం ఓటర్లు: 3041పురుషులు: 1143 మహిళలు: 1135మొత్తం: 2278 పురుషుల శాతం: 76మహిళల శాతం: 74% మొత్తం శాతం: 7515, సుందిల్ల,మొత్తం ఓటర్లు: 2985పురుషులు: 1312 మహిళలు: 1307మొత్తం: 2619 పురుషుల శాతం: 89%మహిళల శాతం: 87% మొత్తం శాతం: 88%మొత్తం రామగిరి మండలం:మొత్తం ఓటర్లు: 32,092 పోలైన పురుషులు 12,339 పోలైన మహిళలు 12,474మొత్తం పోలింగ్: 24,814 పురుషుల శాతం: 78% మహిళల శాతం: 77%మొత్తం శాతం: 77% పోలింగ్ జరిగిందని మండల ఎంపీడీవో బద్రి శైలజరాని తెలిపారు.

### రామగుండం నగరపాలకంలో

# ఇక రెండు సూక్తలు పారిశుద్ధ్య పనులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నూతనంగా ప్రవేశపెట్టిన రెండు పూటల సానిటేషన్ విధానాన్ని సద్వినియోగం చేసుకొని నగరంలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా చేపట్టాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ%శీ%లో గురువారం పారిశుద్ధ్య విభాగం సూపర్ వైజరీ సిబ్బంది , వార్డు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ అదనంగా ప్రవేశపెట్టిన మధ్యాహ్నం షిఫ్ట్ లో పారిశుద్ధ్య సిబ్బందితో టీమ్ వర్క్ చేయించాలని అన్నారు. పారిశుధ్య సిబ్బంది హాజరు, పని తీరు వార్డు అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. సిబ్బంది తమకు కేటాయించిన డివిజన్ లోనే పని చేయాలని అన్నారు.



ప్రతి స్వచ్ఛ ఆటో తప్పనిసరిగా డి ఆర్ సి , కంపోస్ట్ యార్డ్ కు వెళ్లాలని అన్నారు. అన్ని వాహనాలు రన్నింగ్ కండిషన్ లో ఉండేలా చూసుకోవాలని అన్నారు. సేకరించిన చెత్త బరువు తూచి రికార్డుల్లో నమోదు చేసేందుకు మరో రెండు వేయింగ్ యంత్రాలను తెప్పించాలని అన్నారు. ఈ సమావేశ%శీ%లో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎస్ ఇ గురువీర , ఇ ఇ రామన్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , ఆర్ ఓ ఆంజనేయులు , డి ఇ శాంతి స్వరూప్ , ఎ ఇ జమీల్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ లు నాగ భూషణం , సంపత్ , సీనియర్ అసిస్టెంట్ శ్రీపాల్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# శబాష్ క్రాంతి కుమార్..!

- చలిలో వణుకుతున్న అనాథలకు అండ
- రోడ్లపై ఆశ్రయం లేని వారికి దుప్పట్లు పంపిణీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ అన్న

చలి ఎంత పెరిగినా%ొ% మానవత్వం వేడి మాత్రం తగ్గదనడానికి క్రాంతి కుమార్ సేవే నిదర్శనం. రాత్రి వేళ రోడ్ల పక్కన వణుకుతున్న యాచకులు, అనాథలను చూసి చాలామంది దాటవేస్తున్న సమయంలో%ొ% శ్రీసీతారామ సేవా సమితి సభ్యుడు క్రాంతి కుమార్ మాత్రం ఆగాడు. చూసి అందరిలా వాళ్ళను దాటి వెళ్ళిపోలేదు. ఎముకలు కోరుకున్న చలిలో వణుకుతున్న ఇలాంటి వాళ్ల కోసం వెతికాడు. బుధవారం రాత్రి రామగుండం రైల్వే స్టేషన్ నుంచి గోదావరిఖని చౌరస్తా వరకూ స్వయంగా తిరుగుతూ చలిలో గడ్డకట్టుతున్న వారిని గుర్తించి 50 మందికి దుప్పట్లు కప్పాడు. ఎలాంటి ప్రచారం లేకుండా%ొ% ఎలాంటి కార్యక్రమం లేకుండా%ొ% ఒక నిశ్శబ్ద సేవగా కొనసాగించాడు.

దుప్పట్టు భుజాలపై పడిన వెంటనే వారి ముఖాల్లో కనిపించిన చిన్నపాటి చిరునవ్వు%ొ% ఆ కళ్లలో మెరిసిన కృతజ్ఞత%ొ% చలికన్నా హృదయాన్ని ఎక్కువగా తాకిన దృశ్యాలతో.. ఇదే నిజమైన సేవ%ొ% ఇదే మానవత్వం.. అని స్థానికులు అభినందిస్తున్నారు. క్రాంతి కుమార్ చేసిన ఈ సేవా కార్యక్రమం సామాజిక వర్గాల్లో శభాష్ క్రాంతి కుమార్ అంటూ... ప్రశంసల వర్షం కురిపిస్తోంది. క్రాంతి కుమార్ చేసిన సామాజిక సేవను శ్రీసీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ తోపాటు పరువు అభినందించారు.



## దాతృత్వం చాటిన చిలువేరు సమ్మయ్య గౌడ్

- దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేసిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 11/అక్షరం న్యూస్ :-కేసముద్రం మున్సిపాలిటీ బడి తండాకి చెందిన భానోత్ మంగని-బాలు ల కుమారుడు చికెన్ సెంటర్లో పనిచేసే కడు బీదవాడైన బానోత్ సందీప్ గురువారం మృతి చెందారు..ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానిక యువకులు దుష్యంత్ నాయక్ సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ వెంటనే బడితండా బాధితుడి ఇంటికి చేరుకొని సందీప్ పార్దివ దేహానికి పూలమాలలతో నివాళులర్పించారు.. బాధితుడి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు.మృతుడి కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని దహన సంస్కారాలకు నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సాయంగా సహాయం చేస్తానని తెలిపారు. నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతృత్వానికి తండావాసులు సమ్మిగౌడ్ ను ఈ సందర్భంగా అభినందించారు.

## అపోహలు వీడండి..నేత్రదానం చేయండి..!

- ఆయన కండ్లు.. ఇద్దరికి వెలుగులు
- నేత్రదాత సత్యనారాయణకు ఘనంగా నివాళులు




జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని కళ్యాణ్ నగర్ కు చెందిన గుల్బం సత్యనారాయణ(67) అనే వృద్ధుడు గత నెల 30న మృతి చెందగా, విషాదంలో కూడా కుటుంబ సభ్యులు మృతుని నేత్రాలను దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. ఈ సంబర్భాన్ని పురస్కరించుకొని, గురువారం నేత్రదాత సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబ సభ్యులకు లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షులు మామిడి శ్రీధర్, సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే ఎస్ వాసు నేత్రదాన అభినందన పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నేత్రదానంపై అపోహలు, అనుమానాలు విడనాడి మరణానంతరం నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంతో విలువైన మనర్నించిన వ్యక్తి నేత్రాలను నిప్పుకో, మట్టికో అర్పించడంకంటే... ఆ నేత్రాలను దానం చేస్తే, చీకట్లో మగ్గుతున్న ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నేత్రదాత కుమారులు సతీష్, రమేష్, సురేష్, నరేష్ తోపాటు కుటుంబ సభ్యులు, బంధువులు, పలు ప్రముఖ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూటర్లు, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆపద తెలుసుకొని మరి వచ్చేది సమ్మి గౌడ్

- సమ్మి గౌడ్ ఫౌండేషన్ నిస్వార్ధ సేవలు వెలకట్టలేనివి కేసముద్రం ఫోటోగ్రఫీ అసోసియేషన్.
- ఫోటోగ్రాఫర్ కుటుంబానికి సమ్మి గౌడ్ చిలువేరు పరమార్శ
- అనంతరం మృతుని కుటుంబానికి 1 క్వింటా బియ్యం,రూ.5000/- వేలు ఆర్థిక సాయం



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 11/అక్షరం న్యూస్ :-కేసముద్రం మున్సిపాలిటీ కృష్ణాపురం కు చెందిన రమేష్ ఫోటో స్టూడియో అధినేత కుర్న నగేష్ ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందగా కేసముద్రం మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ మిత్రులు విషయం తెలిపిన వెంటనే నగేష్ భార్య భవాని,కూతురు ధరణి, కుమారుడు త్రిశూల్ లతో పాటు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారి చిత్రపటానికి నివాళి అర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు మున్సిపాలిటీ పరిధిలో గల సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్..అనంతరం సమ్మి గౌడ్ వారి కుటుంబానికి 1 క్వింటా బియ్యం, రూ.5000/- ఆర్థిక సహాయం అందజేసారు..గత 25 ఏళ్లుగా కేసముద్రం మండలం టౌన్ లో రమేష్ స్టూడియో ని స్థాపించి మండలం లో ఎంతోమంది ని నూతన ఫోటోగ్రాఫర్స్ గా తీర్చి దిద్ది ఈ సమాజానికి కొత్త మోడల్ ఫోటోగ్రఫీ ని అందజేసిన ఘనత రమేష్ స్టూడియో అన్నదమ్ముళ్లకున్నదని అలాంటి ఒక మంచి ఫోటో గ్రాఫర్ ని మనం కోల్పోవడం చాలా బాధాకరం అని విచారణ వ్యక్తం చేసారు కేసముద్రం మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ కేసముద్రం మండలం లో కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా కష్టం లో ప్రతీ కుటుంబానికి తనకు ఉన్నదానిలో అండగా నిలుస్తున్న సమ్మన్న నిస్వార్ధ సేవలు వెలకట్టలేనివి అని మేము విషయం తెలిపిన వెంటనే స్పందించి కూర్ణ నగేష్ అన్న కుటుంబానికి 10000/- పదివేలు ఆర్థిక సహాయం చెయ్యడం వారి నిస్వార్ధ సేవకు నిర్వహించనం అని వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఫౌండేషన్ సలహాదారు సామల నర్సయ్య, ప్రభురాని, ధనలక్ష్మి,సీనియర్ ఫోటో గ్రాఫర్స్ కూర్ణ రమేష్, శారదా కుమార్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద దామోదర్,సీనియర్ ఫోటోగ్రాఫర్ బండారు సంపత్ గౌడ్,ఎనుమల కరుణాకర్,సామల ప్రవీణ్,ఆవుపాటి అనిల్, ఎండి పాషా,ఉబ్బపల్లి కృష్ణ,పూజారి నవీన్, ముప్ప శ్రీకాంత్,ఎండి రఫీ,శ్రీను,నీలం సుమన్, ఎండి రజాక్,కొత్తపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## జనగామ ప్రధాన రోడ్డు నిర్మాణానికి అడ్డంగా ఉన్న భారీ వృక్షాలను, సోలార్, విద్యుత్ పోల్స్ ను తొలగించాలి

- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్.



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని తొమ్మిదో డివిజన్ జనగామ లో ప్రధాన రోడ్డు నిర్మాణానికి అడ్డంగా ఉన్న భారీ వృక్షాలను, సోలార్ పోల్స్ మరియు విద్యుత్ పోల్స్ ను తొలగించాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో కార్పొరేషన్ అధికారులను కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా జనగామ ప్రజలు ఇట్టి రోడ్డు అధ్వాన్నంగా ఉందని కొత్తగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరిన మేరకు కార్పొరేషన్ అధికారులు గత పది రోజుల క్రితం రోడ్డు నిర్మాణం చేపట్టారని ఆయన పేర్కొన్నారు. పాత రోడ్డు 20 ఫీట్లు ఉండగా దాన్ని 30 ఫీట్లు గా పెంచి రోడ్డు నిర్మాణం పనులు మొదలు పెట్టారని ఆయన అన్నారు. ఇట్టి రోడ్డు కు ఇరువైపులా ఐదు ఫీట్ల వెడల్పు తో కంకర చూర నింపుతున్నారని, ఇందులో సోలార్ పవర్ లైటింగ్ పోల్స్, విద్యుత్ పోల్స్ తొలగించకుండా, భారీ వృక్షాలను తొలగించకుండా కంకరను నింపుతున్నారని దీని వల్ల రోడ్డు నిర్మాణం లోప భూయిష్టంగా ఉందని ఆయన తెలిపారు. కనుక కార్పొరేషన్ అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణానికి అడ్డంగా ఉన్న సోలార్ పవర్ లైటింగ్ పోల్స్, విద్యుత్ పోల్స్ మరియు భారీ వృక్షాలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటన లో కోరారు.



## పాలకులారా జర మమ్ములను పట్టించుకోండి..

- మా...రోడ్డు బాగు చేయండి. సార్ జరా..!
- రోడ్డు బాగు చేయాలని కాలనీవాసుల ప్ల కార్డులతో విన్నూత నిరసన




జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 11 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖనిలోనిన ఫైన్ ఇంక్లైన్ నుండి విటల్ నగర్ కు వెళ్లే మార్గమధ్యంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, కాలనీవాసులు రోడ్డుపై బైఠాయించి గురువారం నిరసన వ్యక్తం చేశారు. కాలనీవాసులు మాట్లాడుతూ.. రోడ్లు గుంతలుగా ఏర్పడడం వల్ల తరచూ ప్రమాదాలు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన కానీ పట్టించుకోవడంలేదని వాపోయారు,వెంటనే అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపియాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాలనీవాసులు కటక్ ప్రవీణ్, సంధ్యారాణి, ఉదయ్, జయమ్మ, మేరు లింగయ్య, కప్పల శ్రీనివాస్, శ్రీకాంత్, ఐలయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609